వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 20, ఆగష్టు, 2023 | 16 పేజీలు


## ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరు ఓటును వినియోగించుకోవాలి




16లో.. జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య

# పల్లా ఎంత ఎత్తుగా ఉన్నాడో..
# అంత కుట్ర చేస్తుండు



2 లో..

నా కుటుంబంలో కలహాలు లేపావు..!!


ఏడేళ్లలో ఒక్కపేదవారికైనా నీకాలేజీలో సీటు ఇచ్చావా..?

ప్రలోబపెట్టే మాటలు విధానాలు మానుకోవాలి

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ నియోజకవర్గంలో పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తన నివాసంలో విలేకరుల సమావేశంలో ధ్వజమెత్తారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ ముందుగా ఆందోళనతో ఉన్న ప్రతీ కార్యకర్తకు ధన్యవాదాలు తెలియచేశారు. తెలంగాణ ఉద్యమంలో సీఎం కేసీఆర్ పిలుపుమేరకు వారికి సైనికుడిలా పనిచేశానని, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆంధ్రకు అమ్ముడుపోయాడు యాదన్న నువ్వు జనగామకు వెళ్లాలి అనగా ఇక్కడికి రావడం జరిగిందన్నారు.

# వర్షాకాలం
# జర పైలం



2 లో..

ముసురుకుంటున్న సీజనల్ వ్యాధులు

డెంగీ, మలేరియా, సాధారణ జ్వరాలు ప్రబలే అవకాశం

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి అంటున్న వైద్యులు

జాగ్రత్తలు పాటిస్తూ లక్షణాలు ముందే తెలుసుకుంటే త్వరగా నయం

**ప్రభాతవార్త ప్రతినిధి,వరంగల్:** వానాకాలం ఆరంభంలో దోమల వలన వేలాది మంది సీజనల్ జ్వరాల బారినపడి ప్రాణాలు సైతం కోల్పోతున్న పరిస్థితి. అనాఫిలిస్, క్యూలెక్స్, ఎడిస్, మన్సోనియా, ఆర్మిజరిస్ అనే ఐదు రకాల దోమల వల్లనే ఎక్కువగా జ్వరాల బారిన పడుతున్నారు. ఆర్మిజరిస్ దోమల వలన వచ్చే జబ్బులు 90శాతం ప్రాణాంతకం కావు. కానీ మిగిలినవాటి వలన మనిషి ప్రాణాలకు ప్రమాదం ఉంటుంది. ఈ దోమలు కుట్టడం వలన మలేరియా, పైలేరియా, డెంగీ, చికున్‌గున్య, చిన్న పిల్లలకు మెదడువాపు వంటి వ్యాధులు వస్తాయి.

8లో..



కేసీఆర్‌ను గెలిపిస్తే మన ఆస్తులన్నీ

## ధరణిలో నుంచి మాయమవుతాయ్

పేపర్ల లీకేజీ పరీక్షలు లేవుగానీ మద్యంకు మాత్రం టెండర్లు..!!

మద్యంవ్యాపారంగా వచ్చే నిధులతో బీసీ బంధు, దళితబంధు

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

## భవిష్యత్తును నిర్ణయించేది యువత



16లో..

మహబూబాబాద్, ఆగస్టు19, ప్రభాతవార్త భవిష్యత్తును నిర్ణయించుకునే నిర్ణేతలుగా ఉన్న యువత తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకొని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ప్రభుత్వ స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## కేయూలో ప్రపంచస్థాయి పరిశోధన




8లో..

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త : ప్రపంచస్థాయి పరిశోధన కేయూలోజరుగుతుందని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో శనివారం ఉదయం రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన 48వ వ్యవస్థాపన దినోత్సవం, న్యాక్ సక్సెస్ మీట్‌లో బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ముఖ్య అతిథిగా

# వర్షాకాలం.. జర పైలం

మొదటి పేజీ తరువాయి

ఈ దోమలు ఇంటి పరిసర ప్రాంతాల్లో నిలిచి ఉండే నీటిలో గుడ్లు పెడతాయి. ఆ గుడ్లు 8రోజులలో పిల్లలుగా మారతాయి. నీరు నిల్వ లేకుండా చూసు కుంటే దోమల వ్యాప్తిని అరికట్టవచ్చు.

**సాధారణ జ్వరం, జలుబు...**

సీజన్ మార్పుతో పెరిగే సూక్ష్మ క్రిముల వలన వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందుతాయి. గాలి, నీటి ద్వారా మానవ శరీరంలోకి సూక్ష్మ జీవులు ప్రవేశిస్తాయి. వైరస్ రకాన్ని బట్టి జ్వరం ఉంటుంది. వైరల్ జ్వరం 3నుంచి వారం రోజుల వరకు ఉంటుంది. రుతుపవనాల రాకతో వర్షాలు జోరందుకునా న్నయి. కొన్ని ప్రాంతాలలో భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అయితే రోజుల తరబడి నీరు నిల్వ ఉండేచోట దోమలు, సూక్ష్మ క్రి ములు వృద్ధి చెంది వ్యాధులకు కారకాలుగా మారే అవకాశముంది. ప్రధానంగా దోమలవ్యాప్తితో 5 రకాల వ్యాధులతోపాటు వైరల్ ఫీవర్స్ విజృంభిస్తాయి. ఈ క్రమంలో వానాకాలంలో అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధులు, లక్షణాలపై అవగాహన కలిగి ఉండి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే వాటి బారి నుంచి సులువుగా బయటపడవచ్చని పేర్కొంటున్నారు.

**టైఫాయిడ్..**

వర్షాకాలంలో టైఫాయిడ్ కేసులు పెరిగే అవకాశం ఉంది. ఇది సాల్మోనెల్లా టైపీ బ్యాక్టిరియా వల్ల వస్తుంది. కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం వలన ఈ వ్యాది సోకుతుంది. చికున్‌గున్యా...చికున్ గునా య్ ఎడిస్ అనే దోమ వలన వస్తుంది. తలనొపి ్ప, వాంతులు, వికారంతోపాటు హఠాత్‌గా జ్వరం రావడం దీని లక్షణాలు. కీళ్ల నొప్పులు తీవ్రంగా ఉంటాయి. జ్వరం తగ్గినా ఈ నొప్పులు ఎక్కువ కాలంఉంటాయి. చికున్‌గున్యా సోకితే మొదటి రెండు, మూడురోజులు జ్వరం ఎక్కువగా ఉంటుంది. ఎడిస్ దోమలు ఇంటి పరిసర ప్రాంతాల్లో పడవేసిన పాత్రలు, ప్లాస్టిక్ వస్తువులు, పూలకుండీలు, డ్రమ్ములు, టైర్లు, ఎయిర్ కండిషన్లు, చెట్టుతొర్రల్లో ఎక్కువగా ఉంటాయి.

**మలేరియా..**

రోగగ్రస్తమైన ఆడ అనాఫిలిస్ దోమ కుట్టడం వలన మలేరియా సోకుతుంది. మలేరియా రోగిని దోమ కుట్టి రక్తం పీల్చినపుడు రోగకారకమైన పరాన్నజీవి దాని కడుపులోకి ప్రవేశించి పెరుగుతుంది. ఆ దోమ మరో వ్యక్తిని కుట్టినపుడు పరాన్నజీవి ఆ వ్యక్తి రక్తంలోకి చేరి వ్యాధి స ంక్రమింపజేస్తుంది. మలేరియా 4రకాలుగా ఉంటుంది. ప్లాస్మోడియం వివక్స్, ప్లాస్మోడియం ఫాల్సి పరం, ప్లాస్మోడియం మలేరియా, ప్లాస్మోడియం ఓవలే. చివరి రెండు రకాలు చాలా అరుదుగా కనిపిస్తుంటాయి. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్మోడియం వివక్ ్స వ్యాప్తి చెందింది. చలితో హఠాత్‌గా జ్వరం రావడం, 15నిమిషాల నుంచి గంట వరకు శరీర ఉష్ణోగ్రత 41 డిగ్రీల సెంటిగ్రేడ్(106 డిగ్రీలఫారన్‌హీట్) వరకు పెరుగుతూ ఉంటుంది. రోగికి చాలా వేడిగా, బలహీనంగా తీవ్రమైన తలనొప్పి రావడం, జ్వరం తగ్గిన తర్వాత బాగా చెమటలు వస్తాయి. ప్రతి 3, 4 గంటలకొకసారి లేదా 3నుంచి 4 రోజులకొకసారి జ్వరం వస్తూ పోతు ఉంటుంది.

**డెంగ్యూ..**

పగలు కుట్టే ఎడిస్ దోమల ద్వారా డెంగ్యు వస్తుంది. ఇది సాధారణ వైరస్ జ్వరం. వైరల్ ఫీవర్ మాదిరిగా అకస్మాత్తుగా జ ్వరం వస్తుంది. తగ్గినట్లు అనిపించి వారం పదిరోజుల్లో మళ్లీ తిరగబడుతుంది. తలనొప్పి, ఒంటినొప్పులు, కీళ్లనొప్పులు తీవ్రంగా ఉంటాయి. ఒక్కొక్కసారి శరీర అంతర్భాగాల్లో రక్తస్రావం కలగడం వలన కాళ్లు, చేతులు, ముఖం, వీపు, ఉదరభాగాల చర్మంపై ఎర్రగా కందినట్లు చిన్న చిన్న మెటిమలు కనిపిస్తాయి. కండ్లనొప్పి, శరీరంపై చిన్న చిన్న దద్దుర్లు, జ్వరం లక్షణాలు ఉంటాయి. ఈ వైరస్ మనిషి రక్తంలోని తెల్ల రక్తకణాలను తింటుంది. దీంతో రక ్తకణాలు తగ్గి ప్రాణాలకు ప్రమాదం కలుగుతుంది.

**హెపటైటిస్ ఏ...**

వర్షాకాలంలో హెపటైటిస్ ఏ(కామెర్లు) వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. ఇది కాలేయ కణాల్లో సంక్రమణ వలన కలుగుతుంది. ఈ వ్యాధికారక సూక్ష్మక్రిములు కలుషితమైన ఆహారపదార్థాలు, తాగునీటిలో కలిసి మనిషి శరీరంలోకి ప్రవేశిస్తాయి. కాలేయ వ్యాధికారణంగా రక్తంలో బిలిరుబిన్ పరిమాణం పెరుగుతుంది. దీని కారణంగా శరీర భాగాలు పసుపురంగులోకి మారుతాయి.

**పైలేరియా..**

పైలేరియా (బోదకాలు) వ్యాధి కూ ్యలెక్స్ దోమ ద్వారా వ్యాప్తి చెంది ఎవరికైనా సోకే ప్రమాదముంటుంది. తరుచువచ్చే జ్వరం, చంకలు, గజ ్జల్లో బిల్లలు కట ్టడం, వెదురుపాముతో మొదలై క్రమేణా అవయవాల వాపునకు దారి తీస్తుంది. ప్రత్యేకించి కాళ్లు, చేతులు, స్థనాలు, వరిబీజం, బుడ్డ, జ్ఞానేంద్రియాలు పాడవడ ం ఈ వ్యాధి ముఖ్య లక్షణాలు. ఈ వ్యాధి ఎలాంటి పరిణామాలకు దారి తీయనప్పటికీ వ్యాధిగ్రస్తుల మానసిక వ్యధ, శారీరక ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. ఈ వ్యాధికారక క్రిమి శరీరంలోకి ప్రవేశించిన కొన్ని సంవత్సరాలకు లక్షణాలు బయటపడుతాయి. దీని నియంత్రణకు సంవత్సరానికి ఒక మోతాదు డిఈసి, ఆల్బండజోల్ మాత్రలు వేసుకోవాలి. జిల్లాలో 6,835మంది బోదకాల వా ్యధిగ్రస్తులు ఉన్నారు. అందులో సూర్యపేట జిల్లాలోనే అధికం.

**మెదడువాపు ...**

మెదడువాపు వా ్యధి కూ ్యలెక్ ్స అనే దోమ కుట్టడం వలన వస్తుంది. ఈ వా ్యధి జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వైరస్ ద్వా రా వ్యాపిస్తుంది. ఇది ఎక్కువగా అక్టో బర్, నవంబర్ మాసాల్లో 4నుంచి 12 సంవత్సరాలలోపు పిల్లల్లో వస్తుంది. ఈ వ్యాధి చిన్న పిల్లలకు ప్రాణాంతకం. శాశ్వత అంగవైకల్యం వచ్చే అవకాశం ఉంది. పంట పొలాలలోని నీటి నిల ్వలలో ఈ దోమ వ్యాప్తి చెందుతుంది. మిర్యాలగూడ డివిజన్‌లోని అన్ని మండలాలతోపాటు యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఆలేరు, భువనగిరి, గుండాల, ఆత్మకూర్(ఎం), మోత్కూరు మండలాల్లో ఈ కేసులు నమోదయ్యే అవకాశముందని వైద్యాధికారులు గుర్తించారు. ఈ వా ్యధి నివారణకు చిన్నారులకు టీకాలు వేయించాలి. పందులు, పక్షుల నివాసప్రాంతాలకు దూరంగా ఉంచాలి.

## వరదలను సమీక్షించిన జిల్లా అదనపు కలెక్టర్ వేణు గోపాల్



గోవిందరావుపేట,ప్రభాతవార్త

గత రెండు రోజులు కురుస్తున్న వర్షాలను వరలను శనివారం ములుగుజిల్లా అదనపు కలెక్టర్ వేణు గోపాల్ స్థానిక అధికారులతో సమీక్షించి పరిశీలించారు. పసర తాడ్వాయి మధ్యలో గుండ్ల వాగు ఉధృతంగా ప్రవహించడంతో బ్రిడ్జి రెండు వైపులా ఇటీవలే పోసిన మట్టి కృంగి పోవడంతో బ్రిడ్జిని పరిశీలించారు. బ్రిడ్జి ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు గుండ్లవాగు ఉధృతంగా ప్రవహించి బ్రిడ్జి పూర్తిగా తెగిపోయిందని, భారీ వాహనాలు దారి మళ్ళించడం జరిగిందని ప్రజలందరూ గమనించాలని, రెండు రోజులు వర్షాలు ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

**ఆగష్టు 20 నాటికి గృహలక్ష్మి దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలి**

ఆగష్టు 20 నాటికి గృహలక్ష్మి దరఖాస్తుల ధృవీకరణ పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులకు సూచించారు. శనివారం గోవిందరావుపేట తహసిల్దార్ కార్యాలయంను సందర్శించి జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ గృహలక్ష్మి పథకం దరఖాస్తుదారుల ధృవీకరణ ప్రక్రియ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు ఆగష్టు 20 లోగా దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వం సొంత జాగా ఉన్న పేదలకు ఇండ్ల నిర్మాణానికి రూ.3లక్షలు అందిస్తుందని. అర్హులైన పేదలకు ఈ పథకం అందే విధంగా పూర్తి పారదర్శకంగా ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం లబ్ధిదారుల ఎంపిక ఉండాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం కింద ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సొంత జాగా ఉన్న పేదలకు, ఆహార భద్రత కార్డు ఉన్నవారికి, రెంటు తో సొంత ఇండ్లు లేని వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అదనపు కలెక్టర్ తెలిపాఆరు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణమాసం ప్రత్యేక పూజలు



గోవిందరావుపేట ప్రభాతవార్త :

గోవిందరావుపేట మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో పరాశక్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిఎంకె గాంధీ అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా పాలాభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా పరాశక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిఎంకె గాంధీ మాట్లాడుతూ .. ఆలయంలో ప్రతి శనివారం మహా అన్నదానం ఏర్పాటు చేసిట్లు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక తహాసిల్ధార్ అల్లం రాజ్‌కుమార్, ఎంపీడీవో జై ప్రవీణ్‌కుమార్, ఆర్ ఐ లు రాజేందర్, సుధాకర్, గ్రామ పంచాయితీ సెక్రటరీ శంకర్లను, ఆలయ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ అల్లూరి శ్రీనివాసరావు, మండల కార్యలయాల అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమంలో రావు పద్మ

ప్రభాతవార్త- హన్మకొండ:

చిరుధాన్యాలపై అవగాహన కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ పాల్గిని మాట్లాడారు. పట్టణంలోని రికార్డు సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో 7వ డివిజన్‌లో నిర్వహించిన చిరుధాన్యాల మీద అవగాహన కార్యక్రమంలో రావు పద్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చిరుధాన్యాలను అధికంగా తీసుకోవడం ద్వారా పోషక విలువలు పెంపొందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వరం కళ్యాణలక్ష్మి పథకం



రాయపర్తి ఆగస్టు 19, ప్రభాతవార్త

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి పథకం వరం లాంటిదని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని తిర్మలాయపల్లి గ్రామం తెట్టేకుంటతండా నూతన గ్రామ పంచాయతీలో ఇటీవల వివాహాలు అయిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాలక్ష్మి పథకం నుండి మంజూరు అయిన ఒక లక్ష నూట పదహారు రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజవెల్లి అనంతప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దోకుడు దేవేందర్, పిఎసిఎస్ డైరెక్టర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టుశిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త

ఉచిత కుట్టుశిక్షణ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం ఈశ్వర్ అన్నారు. మండల కేంద్రంలోని శనివారం విలేకరులతో మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సెట్విన్ న్యాక్ పేదరిక నిర్మూళన సంస్థ సమన్వయంతో త్వరలోనే శిక్షణ ప్రారంభమవుతుందన్నారు. ప్రస్తుతం 10 యూనిట్లు ఏర్పాటు చేసి ఒక్కో యూనిట్‌లో ఉచిత శిక్షణ అందివ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ పూర్తికాగానే కుట్టు మిషన్‌తో పాటు సర్టిఫికెట్ ఉపాధి అవకాశాలు అందిస్తామన్నారు. ఆసక్తిగల మహిళలు అందుబాటులో ఉండి వీవోఏలకు సీసీవోలకు మండల పరిషత్ కార్యాలయంలో నేరుగా సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన మహిళలు లేబర్‌కార్డులు, ఆధార్‌కార్డులు, రేషన్‌కార్డు వంటి పదో తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్లు అందివ్వాలన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సి న అవసరం లేదన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ఖానాపురం, ఆగస్టు 19, ప్రభాతవార్త

మండలంలోని కొత్తూరు గ్రామంలో మేకల రవి ఇటీవల మృతిచెందగా 1999 బ్యాచ్‌కి చెందిన నేతాజీ గురుకుల విద్యాలయం మిత్రులు తమవంతు సహాయంగా 35016 రూపాయలను అందించారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో ఎర్రయ్య, పూర్ణ, సతీష్, సాంబయ్య, మనోహర్, రమేష్, ప్రవీణ్, పూర్ణ, రమేష్, లలితలు ఉన్నారు.



# భూకబ్జా దారుడిపై పి.డి యాక్ట్ కేసు నమోదు



**వరంగల్ క్రైం, ఆగస్టు 19, ప్రభాతవార్త:** నకిలీ పత్రాలతో పేదల భూములను కబ్జా చేసినట్లు నిర్ధారణ ఆయన గోపాల్ పూర్ ప్రాంతానికి చెందిన వలబోజు కేదారేశ్వర్ పై కేయుసి ఇన్స్పెక్టర్ అబ్బయ్య పీడీ యాక్ట్ ఉత్తర్వులను నిందితుడికి చర్లపల్లి కారాగారంలో జైలర్ సమక్షంలో అందజేశారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ సివిల్ ఇంజనిరింగ్ చేసి తనకున్న కంప్యూటర్ పరిజ్ఞానంతో అవసరమైన వారికి బ్యాంక్ రుణాలకు కావల్సిన పత్రాలను తయారు చేసి అందజేసేవారు. ఇదే సమయంలో విదేశాల్లో వుండే వ్యక్తులకు సంబందించిన స్థలాలను జి.పి.ఏ పత్రాలను తయారు చేసేవాడు. ఈ అనుభవంతో నిందితుడు కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఖాళీ జాగలపై నజర్ వేసి వాటిపై నకిలీ జి.పి.ఏ లను సృష్టించి స్థలాలను కబ్జా చేసి అసలు స్థల యజమానులను ఇబ్బందులకు గురిచేస్తూ, రాజీ అయితే స్థలం అసలు యాజమానుల నుండి లక్షల్లో డబ్బులు గుంజేవాడు. అంతే కాకుండా నిందితుడు తయారు చేసిన నకిలీ జి.పి.ఏ పత్రాలతో పాటు బ్యాంక్ రుణాలకు అవసరమైన తప్పుడు పత్రాలను బ్యాంక్‌కు అందజేసి పెద్ద మొత్తం బ్యాంక్ రుణాలు పొందాడు. ఈ కబ్జాదారాడిపై పిర్యాదులు రావడంతో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు రంగంలోకి టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, కేయుసి పోలీసులు జరిపిన విచారణలో నిందితుడు పాల్పడుతున్న భూకబ్జాల తీరు వెలుగులోకి రావడంతో పాటు నిందితుడిపై కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం నాలుగు కేసులు నమోదు కావడంతో నిందితుడిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరిగిందని. ఇకపై ఎవరైనా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న, వారిని మోసం చేసిన సహించేది లేదని. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయబడుతుందని పోలీస్ కమిషనర్ కబ్జారాయుళ్లను హెచ్చరించారు.

## మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య



**సీరోలు, ఆగస్టు19, ప్రభాతవార్త** మండలంలోని మన్నె గూడెం గ్రామంలో యువకుడు మరణించడంతో విషాదచాయలు అలుము కున్నాయి. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన లింగనబోయిన వీరభద్రం(25) తన ఫోన్‌ను ఈ నెల 6న పోగొట్టుకున్నాడు. ఫోన్ పోయిన విషయం అతడి తల్లికి తెలియడంతో మందలించింది. దీంతో మనస్థాపానికి గురైన యువకుడు పురుగులమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నట్లు వారు తెలిపారు.

## పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల పరిశీలన



**చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త** మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను అధికారులు శనివారం సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎలక్షన్ స్పెక్టోరియల్ అధికారి కోకొండ రజిని ఈ మేరకు మండలంలోని తిమ్మరాయినిపహాడ్ పాపయ్యపేట, ధర్మతండా, బోజర్వు గ్రామాలను సందర్శించారు. ఆ గ్రామాల్లో ఉన్నటువంటి ఎన్నికల పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని వాటిని పరిశీలించారు. శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్నందున పోలింగ్‌కు అనుకూలమైన ఏర్పాట్లు ఉన్నాయా లేవా అని తెలుసుకున్నారు. విద్యుత్ సౌకర్యం, ర్యాంపింగ్, మూత్రశాలలు వంటివి అందుబాటులో ఉన్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎల్లయ్య, ఆయా పాఠశాలల హెచ్ఎంలు పాపమ్మ, అనిల్‌కుమార్, ఆరోగ్య శౌరీలు, రాయన్న, కుమారస్వామి, సిఆర్‌పిలు సంపత్, బాలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## తిమ్మరాయిన్‌పహాడ్ సర్పంచ్‌కు సన్మానం



**చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త** మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ సర్పంచ్ కొండవీటి పావని-ప్రదీప్‌కుమార్ దంపతులను గ్రామస్తులు శనివారం సన్మానించారు. సర్పంచ్ హయాంలో గ్రామంలో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరగడమే గాక గ్రామ సమీపంలోని పాఖాల వట్టెవాగుపై చెక్ డ్యామ్ వంతెన నిర్మాణానికి ఇటీవలే నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ద్వారా నిధులు మంజూరి చేసిన విషయం తెలిసిందే. వంతెన నిర్మాణంతో ఎన్నో ఏండ్ల రైతులు, ప్రజల కళ నెరవేరనుంది. ఇలాంటి అభివృద్ధి పనులు సర్పంచ్ హయాంలో జరుగుతుండటంతో గ్రామంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి సర్పంచ్ దంపతులను అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా నిలపాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫాదర్ యాగారెడ్డి, ఉపసర్పంచ్ శౌరి రాజు, గ్రామ పార్టీ అద్యక్షులు కిషోర్, రాజు, మంద చిన్ను, దారావత్ రమేష్, కిరణ్, చింతల జన్ను, సతీష్, రాములు, రవికుమార్ పాల్గొన్నారు.

## అభ్యర్థుల ఖరారులో స్పష్టతనివ్వని పార్టీలు..!

- -ప్రధాన పార్టీల్లో ఆశావహుల తండ్లాట
- -సిట్టింగులకు- ఆశావహుల్లో గుబులు
- -గత ఓటమిలో లోపాలపై సర్వేలు
- -ఇది పరకాల సెగ్మెంట్ తీరు !



**(పరకాల-ప్రభాతవార్త)** పోరాటాల గడ్డగా పేరొందిన పరకాల గడ్డ ఎప్పటికైనా సంచనాలకే అన్న చందంగా మారింది. పరకాల సెగ్మెంట్‌లో ప్రధాన పార్టీలు తమ అభ్యర్థుల ఖరారులో స్పష్టత నివ్వక పోవడంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రధాన పార్టీల్లో ఆశవహుల తండ్లాటయే ఎక్కువగా కనిపిస్తున్నది. పార్టీ శ్రేణులు కూడా సంశయంలో పడిపోయి నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టడుతున్నారు. అధికార పార్టీ నుంచి సిట్టింగ్ అభ్యర్థితో పాటు బీసీ సామాజిక వర్గానికి చెందిన తమ నాయకుడికే టికెట్ కేటాయించాలని సభలు నిర్వహిస్తూ బహిరం గంగానే ప్రకటనలు చేస్తున్నారు. అధికార పార్టీలో క్రమశిక్షణ పేరుతో తీసుకునే చర్యలు ఈ విషయంలో వర్తించకపోవడం గమనార్హం. పరకాల సెగ్మెంట్ అభ్యర్థి ఎవరో ఇప్పటివరకు అదినేత ప్రకటించకపోవడం పట్ల రాజకీయ పరిశీలకులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. అది ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో అనే సంశయంలో అధికార పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీలోనూ అభ్యర్థి మార్పుపై తర్జభర్జన కొనసాగులున్నట్లు సమా చారం. అలాగే బిజెపి పార్టీలో కూడా అదే విధమైన చర్చ కొనసాగులున్నట్లు తెలిసింది. కాగా ఆ రెండు పార్టీలు గత అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం పరాజయం పాలైనాయి. అయితే ఆ పార్టీల పరాజయం అభ్యర్థుల వల్లనే అనే దానిపై కూడా విశ్లేషణ జరుపుతున్నట్లు వినికిడి. ఈ క్రమంలో ఆ పార్టీల్లో చేరడానికి ఇక డాక్టర్, మరోక పార్టీలో చేరడానికి ప్రముఖ వ్యాపారి ఆశావహులుగా పరకాల సెగ్మెంట్ పై ఆశపడుతున్నట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికీ మూడు ప్రదాన పార్టీలలో పరకాల సెగ్మెంట్ నూతన అభ్యర్థులకే కేటాయించే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. ఇది ఇలా ఉండగా ఈ నెల 21న అధికార అదినేత కేసీఆర్ బిఆర్ఎస్ అభ్యర్థుల జాబిత విడుదల కానున్నాయని ఆ పార్టీ వర్గీ యులు చెబుతున్నారుజఅయితే మిగతా పార్టీలు మాత్రం అభ్యర్థుల జాబితా విడుదల విషయంలో మల్లగుల్లాలు పడుతున్నట్లు సమాచారం.




## 184వ వార్షిక ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త** నర్సంపేట పట్టణం యందు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోషియేషన్ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు బండారి సురేష్ ఆధ్వర్యంలో 184వ వార్షిక ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు తక్కేల్లపల్లి సోమేశ్వర్ ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ జాకస్ మండె డాక్యురె చిత్రపటానికి పూలమాల టెంకాయలు సమర్పించి ఛాయాచిత్ర పథక ఆవిష్కరణ చేసి కేకు కట్ చేసి విఠాయిలు పంపిణీ చేయగా డివిజన్ అధ్యక్షులు బండారి సురేష్ మాట్లాడుతూ ఛాయాచిత్రం మరుపురాని దృశ్యాలను చూపిస్తూ పరికరముగా తీసుకొచ్చిన డాగురెకి ధన్యవాదాలు తెలుపుతూ ఫోటోగ్రఫీ వృత్తిపై ఆధారపడే కుటుంబాలు అనేకమంది తమ వృత్తిలో క్రమశిక్షణతో తమ తమ కుటుంబాలకు న్యాయం చేయాలని కోరుతూ, సామాజిక మార్పులలో అనేక టెక్నాలజీలతో వెనుకబడుతున్న ఫోటోగ్రఫీ కుటుంబాలకు ప్రభుత్వం పెనుదండగా ఉండి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొంతి అమరేందర్, బేతి విశ్వబింధు(భాస్కర్), గిరగాని దుర్గెష్ గౌడ్, బేతి కన్నయ్య, కుసుమ శంకర్, ఎస్కే జావిద్, మచ్చిక రాజ్ కుమార్ గౌడ్, రాజేందర్, నర్సంపేట డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 5కే రన్‌లో కార్యక్రమంలో భారీగా పాల్గొన్న అంగన్వాడీ టీచర్స్



**నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త** వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశానుసారం నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ఓటరు చైతన్య కార్యక్రమంలో భాగంగా శనివారం నర్సంపేట పట్టణంలో జరిగిన 5కే రన్ కార్యక్రమంలో సిడిపివో రాధిక ఆధ్వర్యంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ అందరూ భారీగా ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం మానవహారం నిర్వహించి నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదాన్ని అందరూ ముందుకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో సిడిపివో రాధిక, ఏసిడిపివో విద్య, హేమలత, అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లభారతి, సూపర్వైజర్లు మంజూల, శ్యామల, శ్రీదేవి, రమాదేవి, మాధవి, రాధ, ఝాన్సీరాణి, హేమలత, నజ్మా, పారిజాతం, వాసంత, జయరాణి, ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి శిరీష, అరుణకుమారి, శ్రీదేవి, వెంకటలక్ష్మి, రాణి, రమాదేవి, కస్తూరి, సుగుణ, అన్ని మండలాల నాయకులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మదిరెమందపల్లి గ్రామపంచాయతీ రికార్డుల తనిఖీ



**దుగ్గొండి, ఆగస్టు 19, ప్రభాతవార్త** మండలంలోని మదిరెమందపల్లి గ్రామపంచాయతీ రికార్డులను డీఎల్‌పివో వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. ఈ సంరద్భంగా ఆయన గ్రామంలోని పల్లె ప్రకృతివనం, స్మశానవాటిక, డంపింగ్ యార్డులను తనిఖి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయి సిబ్బంది గ్రామఅభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. పారిశుద్ద్య నివారణకు తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళపై దాడిచేసిన వారిపై అట్రాసిటీ నమోదు చేయాలి

**-గిరిజన సంఘ నాయకుల డిమాండ్**

కాటారం, ఆగష్టు 19, ప్రభాతవార్త

గిరిజన మహిళపై దాడిచేసిన పోలీసులను అరెస్ట్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గిరిజన సంఘాల నాయకులు శనివారం డిమాండ్ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజే గిరిజన మహిళను రాత్రిపూట పోలీస్‌స్టేషన్‌కు తరలించి తీవ్రంగా కొట్టడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మహిళ అని చూడకుండా విచక్షణ రహితంగా కొట్టటడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఈసంఘటనకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. అదే అగ్రకులానికి చెందిన వారైతే ఇలా జరిగేది కాదని తెలంగాణ ప్రభుత్వంలో గిరిజనులకు రక్షణ లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులకు కొట్టె హక్కు ఎవరిచ్చారని, ఓవైపు ఫ్రెండ్లీ పోలీస్ అని మరో పక్క ఇలాంటి ఘటనలు జరుగుతుంటే ప్రభుత్వ యంత్రాంగం ఏంచేస్తుందని అన్నారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో గిరిజన సంఘ నాయకులు అజ్మీరా కిషన్ నాయక్, భూక్య రాములు, బానోతు జగపతి, సంగీ, రాజు, లాలు, విజేందర్, బానోతు లాల్ నాయక్, భూక్య బాలు, జుములల్, కమల, మల్లక్క, మౌనిక, రజిత, సమ్మక్క, రోహిత్, అక్షయ్ తదితరులు ఉన్నారు.






## ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



కాటారం, ఆగష్టు 19, ప్రభాతవార్త

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కాటారం మండలకేంద్రంలో అయ్యప్ప ఫోటో అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఫోటోగ్రఫీ సృష్టికర్త చార్లెస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పేదలకు పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప ఫోటోగ్రఫీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కనుకుల శివ, ఉపాధ్యక్షుడు మేకల రమేష్, కోశాధికారి రాజబాబు, సభ్యులు రాజేష్, ప్రకాష్, దేవేందర్, ప్రసాద్, రాజేశ్వరి, ఈర్నాల సుమన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యూత్ విభాగానికి నాయిని రాజీనామా..!



కాటారం, ఆగష్టు 19, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ కాటారం సబ్ డివిజన్ యూత్ విభాగం అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు నాయిని శ్రీనివాస్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యునిగా కొనసాగడంతో పాటు యూత్ విభాగం సబ్ డివిజన్ అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నట్లు వెల్లడించారు. పలు కారణాల దృష్ట్యా సభన డివిజన్ యూత్ అధ్యక్ష పదవికి స్వతహాగా రాజీనామా చేయుటకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఇన్ని రోజులుగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. కావున ఇట్టి రాజీనామా పత్రాన్ని త్వరలో బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్‌కి పుట్ట మధూకర్‌కు అందజేయనున్నట్లు తెలిపారు.

## ధరణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాగరాజు



పరకాల, ఆగష్టు 19, ప్రభాతవార్త

ధరణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హన్మకొండ జిల్లా నడికుడ మండలం తహసీల్దార్ కార్యాలయములో ధరణి టెక్నికల్ స్టాఫ్‌గా పనిచేస్తున్న నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను నమ్మి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించినందుకు సంఘం గౌరవ అధ్యక్షులు రూప్‌సింగ్, రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం, కోశాధికారి హిమేష్‌కుమార్, ధరణి ఉద్యోగులకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బండి సంజయ్‌ని సన్మానించిన సునీల్ రెడ్డి



కాటారం, ఆగష్టు 19, ప్రభాతవార్త

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌ను తన నివాసంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపడంతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు బిజెపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, యువ నాయకులు కురుమ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

పరకాల, ఆగష్టు 19, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించి పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. శనివారం మార్కెట్ ఆవరణంలో నూతనంగా నిర్మించిన రూ. 84 లక్షలతో షాపింగ్ కాంప్లెక్స్ రూ. 15లక్షలతో టాయిలెట్స్ బ్లాక్.రూ.26 లక్షలతో 40వేల లీటర్ల సామర్థ్యం గల ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంక్, రూ.73 లక్షలతో మార్కెట్ యార్డు చుట్టూ నిర్మించిన ప్రహరీగోడను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మార్కెట్ యార్డులో అన్ని సౌకర్యాలు ఏర్పాటు కల్పించామన్నారు. పరకాల మార్కెట్ యార్డును ఆధునికరణగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న చైర్మన్, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. స్థానిక ప్రజలు మార్కెట్ యార్డు షాపింగ్ కాంప్లెక్స్‌ను ఉపయోగించుకోవాలని అన్నారు. గత ప్రభుత్వాల్లో మార్కెట్ యార్డును పట్టించుకున్న దాఖలాలు లేవని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత మార్కెట్లు యార్డుల రూపురేఖలు మరాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. దేశంలోని రాష్ట్రాలన్ని తెలంగాణ వైపు చూసేల చూసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాగులో కొట్టుకుపోయిన దుక్కిటెద్దు

మహాముత్తారం, ఆగష్టు 19, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు కోనంపేట వాగు ఉప్పొంగింది. శనివారం మండలకేంద్రానికి చెందిన కోడూరి బాపుకు చెందిన దుక్కిటెద్దు మేతకు వెళ్లి వాగులో కొట్టుకుపోయి మృతి చెందింది. వ్యవసాయ పనులు సాగుతున్న క్రమంలో దుక్కిటెద్దు మృతి చెందడంతో వ్యవసాయం కుంటుపడుతుందని రైతు కుటుంబం విలవిలలాడింది. మృతి చెందిన దుక్కిటెద్దు విలువ సుమారు రూ.60వేల వరకు ఉంటుందని బాధితులు తెలిపారు. ఆర్థిక సహాయం అందేలా చూడాలని స్థానిక ప్రజలు, రైతులు, బాధిత కుటుంబీకులు కోరుతున్నారు.

## అక్రమ అరెస్ట్‌లను వ్యతిరేఖిస్తూ నిరసన

కాటారం, ఆగష్టు 19, ప్రభాతవార్త

సమగ్ర శిక్షణ ఉద్యోగులను శుక్రవారం హైదరాబాద్‌లో అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం కాటారం మండలకేంద్రంలోని ఎమ్మార్సీలో మధ్యాహ్నం భోజన విరామం సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి సగ్ర శిక్షణ ఉద్యోగులు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈనిరసన కార్యక్రమంలో సీసీఓ. సిరిసిల్ల వరప్రసాద్, మిస్ సుదర్శన్, సిఆర్‌పి రవి, ఓఎస్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబాలకు చేయూత

**– నిత్యావసర సరుకులు అందించిన ఫోటోగ్రాఫర్లు**

పరకాల, ఆగష్టు 19, ప్రభాతవార్త



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాలుగు నిరుపేద కుటుంబాలకు చేయూతనందించారు. మండలంలోని నాగారం గ్రామంలో నిరుపేదలైన నలుగురు కుటుంబీలకులకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను పరకాల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అందించింది. ఈ కార్యక్రమంలో పరకాల ప్రాంతానికి చెందిన అబ్బాడి రవిందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశిరెడ్డి రవిందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిట్టిరెడ్డి రవిందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పేరాల రమేష్, కోశాధికారి రంగు పూర్ణచందర్, అధ్యక్షుడు కుడికాల సత్యనారాయణ, కే.మహేందర్‌రెడ్డి, భాస్కర్, రాధకృష్ణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహాముత్తారంలో ఘనంగా ఫోటోగ్రఫీ డే వేడుకలు




మహాముత్తారం, ఆగష్టు 19, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలకేంద్రంలో శనివారం ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండి పాషా, ఫోటోగ్రాఫర్స్ సుధాకర్, సాజ్, నరేష్, ఆర్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని అస్తవ్యస్థంగా మార్చిన కేసిఆర్ ప్రభుత్వం

**- పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**

ప్రభాతవార్త- హన్మకొండ:

తెలంగాణ రాష్ట్రంలో తొమ్మిదిన్నర సంవత్సరాల కేసిఆర్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ విద్యారంగం పూర్తిగా సంక్షోభంలో కురుకు పోవడమే కాకుండా అస్తవ్యస్తంగా విద్యారంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోవడమే కాకుండా అస్తవ్యస్తంగా మారిందని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బిన నరసింహారావు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హన్మకొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రతినిధి బృందంగా జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ.కి ఇవ్వడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి బి.నరసింహారావు అలువాల నరేష్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలు పూర్తిగా విస్మరించిందని గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న 5500 కోట్ల రూపాయల స్కాలర్‌షిప్స్ ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లిం మైనార్టీ పేద విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవసరాలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యారంగాభివృద్ధి, ప్రభుత్వ విద్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు ఏ.ప్రవీణ్, వినయ్, అభిరామ్, సతీష్, వాసు, యశ్వత్, శ్రీకాంత్, వెంకి, సాహిత్, మహేందర్, వెంకన్న నితీన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## కేయూ డిగ్రీ 6వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల



ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త : జూన్‌నెలలో నిర్వహించిన బీఎ/బీకాం/బీబీఎ/బీఎస్సీ డిగ్రీ ఆరవ సెమిస్టర్ ఫలితాలను వైస్ ఛాన్సలర్ ఆచార్యతాటికొండ రమేష్ శనివారం విడుదల చేశారు. మొత్తం 45219మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 22014మంది 48.68శాతం ఉత్తీర్ణత సాధించినట్లు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చునని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు ఆచార్య ఎస్.జ్యోతి, ఆచార్య మహ్మద్ ముస్తఫా, డాక్టర్ తిరుమలదేవి, డాక్టర్ ఎ.నరేందర్, సహాయ రిజిస్ట్రార్ లింగంపల్లి రాము ఉన్నారు.

# అన్ని వర్గాల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం

- మైనార్టీ సంక్షేమానికి సీఎం కేసిఆర్ పెదపీట
- మైనార్టీల అభివృద్ధికి వంద శాతం సబ్సిడీ రుణాలు
- లబ్ధిదారులకు మైనారిటీ రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరూరి

ప్రభాతవార్త- హన్మకొండ:



తెలంగాణ రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తెలిపారు. హన్మకొండ అంబేద్కర్ భవన్లో హన్మకొండ జిల్లా పరిధిలోని 164 మంది లబ్దిదారులకు ఒకకోటి 64లక్షల రూపాయల విలువ గల చెక్కులను జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్దపీట వేస్తున్నారని అందులో భాగంగానే వంద శాతం సబ్సిడీతో ఒక లక్ష రూపాయల రుణాలను అందిచేందుకు సీఎం కేసిఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. మైనార్టీ విద్యార్థుల కోసం గురుకుల ఏర్పాటు, ఉద్యోగాల కల్పనలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తున్నట్లు తెలిపారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 41 మందికి వంద శాతం సబ్సిడీతో లక్ష రూపాయల చెక్కులను అందజేసినట్లు పేర్కొన్నారు. లక్షల రూపాయల సబ్సిడీ రుణాలు అందుకున్న లబ్ధిదారులు ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులు ఎమ్మెల్యేని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపిపి సునీత, జడ్పిటీసీ సునీత, కార్పొరేటర్లు, డా.ఇండ్ల నాగేశ్వరరావు, సిరంగి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 18మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త : కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ పరీక్షలలో 18మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో ఎస్జీకాలేజ్ నల్గొండలో నలుగురు, సీకెఎం కాలేజీ వరంగల్‌లో ఇద్దరు, ఏఎస్ఎం కాలేజీ వరంగల్‌లో 12మంది ఇబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

## యుని సిటీ ప్లాట్ల వేలంలో పాల్గొనండి

**- కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్**

ప్రభాతవార్త- హన్మకొండ:

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ఓఆర్ఆర్ ఉనికిచర్ల దగ్గర చేపట్టిన ప్లాట్ల వేలం పాటలో పాల్గొని విజయవంతం చేయాలని కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ కోరారు. శనివారం ఉనికిచర్లలో కూడా చేపట్టిన యునిసిటీ వేలంపాల పనులను వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ బాషతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర ప్రజలకు తక్కువ ధరలో ఉన్నత ప్రమాణాలతో కూడిన ప్లాన్లను అందిచడం జరుగుతుందని వివరించారు. యూనిటి సిటీలో వాస్తు, అండర్ గ్రౌండ్, డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ ఎలక్ట్రిసిటీ, ఇతర అత్యున్నత వసతులతో ప్లాట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. కూడా ఏర్పాటు చేసిని ఈ ప్లాట్లు వివిధ రంగాల్లో పనిచేస్తున్న వినియోగదారులకు అన్ని విధాల అనుకూలంగా ఉంటాయని, తక్కువ ధరలో సైతం లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో పీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావు, జేపీవో శంకర్, కూడా సిబ్బంది పాల్గొన్నారు.

## సిడిసి కళాశాలలో మెగా జాబ్ మేళా

ప్రభాతవార్త- హన్మకొండ:




ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్‌రెడ్డి, కిషన్‌పురలోని సిడిసి కళాశాలలో మెగా జాబ్‌మేళాను నిర్వహించారు. 57 రకాల కంపెనీలతో, సుమారు 4500 మంది నిరుద్యోగ యువత హాజరై జాబ్‌మేళాలో పాల్గొన్నారు. ఎన్లైట్ క్యాడ్ ఇంజనీరింగ్, సన్స్ ఇండియా సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, మెడ్‌ప్లస్, ఐడీబీఐ, బెవ్ శ్రీ, రియాలిటీ, క్వేస్‌క్రాప్, ఎంపవర్మెంట్ సర్వీసెస్ జాబ్‌మినార్, ప్రీమియర్ హెల్త్ కేర్, శ్రీవిజయబయోఫర్టిలైజర్ వంటి కంపెనీల నుండి 500 మందికి తక్షణమే అపాయింట్ మెంట్ ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. మరో 800లకు పైగా ఉద్యోగాలకు మరో విడుత ఇంటర్వ్యూ తర్వాత ఎంపిక చేయ్యడం జరుగుతుందని తెలిపారు.

## నిరుపేద విద్యార్థి ఉన్నత చదువు కోసం ఫీజు అందజేత

రాయపర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన కొండలక్ష్మి సంపత్‌ల కూతురు కొండా హర్శిని పదవ తరగతి మండల స్థాయిలో రెండవ రాంక్, జిల్లా స్థాయిలో మూడవ రాంక్ సాధించింది. ఉన్నత చదువుకు పేదరికం అడ్డురావడంతో దిక్కుతోచని స్థితిలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కలవడంతో హర్షిని పాలిటెక్నికల్ డిప్లోమా కోర్సు చదువుకు అండగా ఉంటానని హామీ ఇవ్వడంతో పాటు కాలేజీ ఫీజుకు 88000 రూపాయల చెక్కును బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి రాజేంద్రప్రసాద్, మండల పార్టీ అపాధ్యక్షులు పుల్లూరు దామోదర్, గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు పాపురం సాయిలు, వార్డు మెంబర్లు దురిశెట్టి, రమేష్, అంగిరేకుల శ్రీను, గారే చిన్న సాయిలు, కారంపోడి యాకయ్య ఆకారపు ఎల్లయ్య, మేడి వెంకన్న, దురిశెట్టి రజినీకాంత్, ఎండి.రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు పదివేలు ఇచ్చినా.. ధర్మారెడ్డి పతనం ఖాయం..!

**-మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

పరకాల, ఆగస్టు 19, ప్రభాతవార్త

నా మీద అవాకులు చవాకులు పలుకుతున్న నువ్వు ఓటుకు పదివేలు ఇచ్చిన నీ పతనం ఖాయమని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం బిజెపి పట్టణ కార్యాలయంలో మార్త బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దళితులు అంటే నీకెందుకంత అలుసు? ఏ దళిత బిడ్డకైనా షేక్ హ్యాండ్ ఇచ్చావా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే దృష్ట్యా పాలనను పరకాల ప్రాంతం నుంచి తరిమి వేయడానికే యమధర్మరాజు నుంచి ఆజ్ఞ తీసుకుని వచ్చానన్నారు.. గట్టి పోటీ ఇచ్చే నాయకులు లేకపోవడంతో రెండు పర్యాయాలు గెలిచావని చెప్పారు. ఈ దఫా బిజెపికి మొలుగూరి దన్నుగా ఉన్నడని మరిచిపోవద్దని హెచ్చరించారు. ఓటుకు పదివేలు ఇచ్చినా, మహిళలకు తులం బంగారం పెడతానని అనుచరులతో ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాజకీయ ముసుగులో కాంట్రాక్ట్ పనులు చేసుకుంటున్నారని ఆరోపించారు. దళితులపై అక్కను చూపించే నీ చర్యలు నియోజకవర్గ ప్రజలకు తెలియనివా అన్నారు. అయిన వారి ఒట్లు నీకెందుకు అని ప్రశ్నించారు. పరకాల నియోజకవర్గ ప్రజలు నిన్ను నమ్మే పరిస్థితి లేదని, పార్టీని నమ్ముకున్న వారికే నట్టేట ముంచి మాటిమాటికీ మారుస్తున్నామని విమర్శించారు. నా రాజకీయ అనుభవంలో ఎంతో మంది రాజకీయ నాయకులను చూశానని, కానీ నీ



అంత స్వార్థపరుడుని చూడలేదన్నారు. యువతను, దళితులను, బిసి బిడ్డలను బలి చేస్తున్నావని వారంతా నిన్ను బాధ పెట్టాలని చూస్తున్నారని బిక్షపతి హెచ్చరించారు. సమావేశంలో సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి, దండు నరేష్, ఆకుల రాంబాబు, సంపు పురుషోత్తం, కానుగుల గోపినాథ్, బొచ్చు ఏక్‌ప్రసాద్, సుభాష్‌తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మగుడి నిర్మాణానికి 50వేల విరాళం

రాయపర్తి, ఆగస్టు 19, ప్రభాతవార్త



మండలంలోని మైలుబునగర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మగుడి నిర్మాణానికి బిఆర్ ఎస్ నాయకులు పెండ్లి మల్లారెడ్డి శనివారం 50వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ గారె హేమలత రవీందర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో చిక్కొండ వీరస్వామి, సంతోష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళపై దాడి చేసిన పోలీసులు,ఎస్ఐపై

# క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

**నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**

హైదరాబాద్ ఎల్బీ నగర్ పోలీస్ స్టేషన్‌లో విచారణ పేరుతో గిరిజన మహిళపై దాడి చేసిన పోలీసులు,ఎస్ఐపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్య జగన్ నాయక్ అన్నారు. శనివారం నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో ఎల్‌హెచ్‌పిఎస్, ఎంఆర్‌పిఎస్,టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు ధారవత్ సుభాష్ నాయక్ వ్యవహరించగా ముఖ్య అతిథిగా ఎల్‌హెచ్‌పిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు భూక్య జగన్ నాయక్, ఎంఆర్‌పిఎస్ వరంగల్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్ మాదిగలు హాజరై మాట్లాడుతూ హైద రాబాద్‌లో వరలక్ష్మి అనే గిరిజన మహిళ భర్త చనిపోవడంతో తన ముగ్గురు పిల్లలను చూసు కుంటూ,ఇళ్లలో పని చేసకొని బతుకుతుంది. ఆగస్టు 14 నాడు ఆమె తన కూతురు పెళ్లి ఖర్చుల కొరకు దేవరకొండలో ఉండే తన అన్న దగ్గర నుంచి 3 లక్షలు తీసుకొని,ఎల్బీ నగర్ రింగ్ రోడ్డు దగ్గర 15 ఆగస్టు రోజు రాత్రి 11 గంటలకు బస్సు దిగింది.బస్టాండ్‌లో లక్ష్మితో పాటు ఇంకా కొంతమంది ట్రాన్స్ జెండర్ మహిళలు కూడా ఉన్నారు.పోలీసులు అర్ధరాత్రి 11 గంటలకు వచ్చి మీరెందుకు ఇక్కడ నిల బడ్డారు అని గట్టిగా మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్స్‌తో పాటు లక్ష్మిని కూడా ఎక్కించుకొని ఎల్బి నగర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొని వెళ్లినారు.48 గంటలు పెట్టుకొని పోలీసులు ఆమెను కొట్టరాని దగ్గర కొట్టడం జరిగింది.తనను ఎందుకు కొడుతు న్నారని అని అడుగుతే ఆమె నోట్లో బట్టలు కుక్కి కారణం చెప్పకుండా రెండు రోజులు స్టేషన్‌లోనే ఉంచుకొని,మూడో రోజు మీ ఇంటికి వెళ్ళిపో అంటే,ఆమె నడవలేని స్థితిలో ఆటోలో నందిహిల్స్ చేరుకుంది.కారణం లేకుండా లక్ష్మి శరీరమంతా కండిపోయేటట్టు కొట్టిన పోలీసులను సస్పెండ్ మాత్రమే కాకుండా విధుల నుండి తొలంగించడంతో పాలు ఎస్సై పై ఎస్‌సి, ఎస్‌టి



అట్రాసిటీ యాక్ట్ పెట్టి వారిని అరెస్ట్ చేయాలి లక్ష్మి డబ్బులు మూడు లక్షలు,మూడు తులాల బంగారు గొలుసు,ఆర తులం కమ్మలు ఆమెవి ఆమెకు వెంటనే ఇప్పించాలని పోలీస్ స్టేషన్‌లో రెండు రాత్రులు ఆడవాళ్లను పెట్టుకోవడం సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం నేరం.ఈ నేరానికి పాల్పడిన సంబంధిత పోలీసులు,ఎస్ఐ వీరందరిపై కూడా చర్యలు తీసుకోవాలి,ఇట్టి దాడికి పాల్పడ్డ పోలీసులను వెంటనే విధుల నుండి తొలంగించాలని డిమాండ్ చేశారు.

# పోచమ్మతల్లి దేవాలయంలో మొక్కలు నాటిన కౌన్సిలర్

**నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**

10వ వార్డులో పోచమ్మతల్లి దేవాలయంలో పూల మొక్కలను కౌన్సిలర్ నాటారు.ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం నర్సంపేట పట్టణంలోని 10వ వార్డులోని పోచమ్మతల్లి దేవాలయంలో పూల మొక్కలు నాటిన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ దేవాలయ అభివృద్ధి కమిటీ అలయ పూజారులు ఆదివారం నుండి పోచమ్మ బోనాలు మొదలవు తుండడంతో పట్టణ ప్రజలకు ఆడపడుచులకు ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికిన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ గుడి



పూజాలరు ఆలయ అభివృద్ధి కమిటీ గత 10 సంవత్సరముల నుండి పోచమ్మ టెంపుల్ దినదిన అభివృద్ధితో పాటు అహ్లాదకరంగా ఉండేవిధంగా తీర్చిదిద్దడం జరుగు తుంది.అందులో భాగంగా అమ్మవారి పూజకు మరియు మహిళలకు ఉపయోగకరమై నటువంటి పూల మొక్కలను వార్డులోని ఎదుర బోయిన రామస్వామి, వలస సత్యనారా యణ, శెర్ల శ్రీనివాస్, కల్వచర్ల వాసు, సుధాకర్, గన్నోజు వేణు, పున్నం రాజు, ఆవుల శ్రీకాంత్, పస్తం ఎల్లస్వామి, మామిడాల రమేష్, మామి డాల శివ, రావుల స్వరూప, మామిడాల యాద మ్మ, లింగాల స్వరూప, కొలువుల వసంత, బత్తుల మంగమ్మ, మామిడాల సరోజన, ఆరెపల్లి పద్మ, డ్యాగల సమ్మక్క, దుసరి సంపూర్ణ వార్డులోని మహిళలు పుల ప్రముఖులు యువత మున్సిపల్ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

## రాభోయే రోజుల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

**నెక్కొండ, ఆగస్టు 19, ప్రభాతవార్త**

రాభోయే రోజుల్లో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్ అన్నారు. నెక్కొండ మండలంలోని పెద్దకోర్పోల్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ డోర్ టూ డోర్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అడ్వకేట్ బండి శివకుమార్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి మాట్లాడుతూ రాభోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం ఏర్పడిన తర్వాత అందించే సంక్షేమ పథకాల పథకాల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించడమే ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా స్వీకరించాలన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అవినీతి పరిపాలన గురించి ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త ఈ యొక్క కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు జై.లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకుడు రామారావు, రాము, పెద్దకోర్పోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమన్న, నాయకులు పడాల రవి, బొడ్డుపల్లి యాదగిరి, మెండే రవి, వెంకన్న, రాజేందర్, కమల్‌హాసన్, పాల్గొన్నారు.



## ఫోటో గ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



**చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు దొరకకా ఇబ్బందులు పడుతున్న ఫోటో గ్రాఫర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఫోటో గ్రాఫర్ల అసోసియేషన్ మండల అధ్యక్షుడు దొంతి సతీష్‌గౌడ్ అన్నారు. 184వ ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవ వేడుకలు మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను పురస్కరించుకొని ఫోటో గ్రాఫి అసోసియేషన్ ఆద్వర్యంలో జెండావిష్కరణ చేపట్టి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా నిర్వహించే సీనియర్ ఫోటో గ్రాఫర్ సన్మానంలో భాగంగా తోటి ఫోటో గ్రాఫర్లు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోటో గ్రాఫి వృత్తిలో ఉన్న ఎంతో మంది ప్రమాదాలకు గురయ్యారన్నారు. దీంతో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో సతమతం అవుతున్నాయన్నారు. ప్రస్తుతం సాంకేతిక యుగంలో ఫోటో గ్రాఫర్లకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహకారం అందించి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బాధ్యుడు దొంతి సంతోష్‌గౌడ్, మండల కార్తిక్, మండల బాధ్యుడు కుంట రాజు, మంద రమేష్, లక్ష్మణ్, ఇస్లావత్ గోపి, పోలు రాజు, మహేష్, చంద్రశేఖర్, తడుక రాజుగౌడ్, కోమాండ్ల రమేష్, గుడివాడ రాజు, జన్ను దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



**నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**

విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైస గణేష్ అన్నారు.శనివారం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పైస గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కార్పొరేట్,ప్రైవేట్ ఫీజుల దందా కొనసాగుతున్న ఇప్పటికీ ప్రభుత్వం వాటి నియంత్రణ కోసం ఎలాంటి చర్యలు తీసుకొలేదని మంత్రులు ఉపసంఘం,తిరుపతిరావు కమిటీ రిపోర్టు బహిర్గతం చేయకపోవడం చూస్తే ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనూకులంగా వ్యవహరిస్తున్నట్లు ఉందని అన్నారు.విద్యాసంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్నా యూనిఫామ్స్ ఇవ్వలేదు,కొన్ని టైటిల్స్ పాఠ్యపుస్తకాలు పంపలేదు,చదువులు చెప్పే టీచర్లు లేరు, పారిశుద్య కార్మికులు లేరు,అనేక సమస్యలతో విద్యా సంవత్సరం ప్రారంభమైన నిర్దిష్టమైన చర్యలు ప్రభుత్వం తీసుకోవడం లేదన్నారు.రాష్ట్రంలో భారీ సంఖ్యలో టీచర్,లెక్చరర్స్ ఖాళీలు ఉన్నాయి.వాటి భర్తీ చేయడం లేదు,ఒక్క డిఎస్సి ఇప్పటివరకు వేయలేదు.అందుకే ఈ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు కొయ్యాల మోహన్ అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల కమిటీని ఎన్నుకున్నారు.జూనియర్ కళాశాల కార్యదర్శిగా జీవన్, అధ్యక్షులుగా అఖిల్, సహాయ కార్యదర్శి అజిత్, చందు, లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు కార్తీక్, రాజు, సభ్యులుగా ప్రశాంత్, విజయ్, కిరణ్, అరవింద్, శివ, సాగర్, జస్వంత్, రాకేష్, దేవా, సవీన్, అఖిల్ పై వారితో కమిటీ ఎన్నుకున్నారు.

## హైకోర్టు ఉత్తర్వులను మున్సిపాలిటీ ప్రిన్సిపల్ సెక్రటరీకి అందజేసిన మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్

**నర్సంపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**

తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను తెలంగాణ మున్సిపాలిటీ ప్రిన్సిపల్ సెక్రెటరీ హైదరాబాద్‌కి నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మరియు కౌన్సిలర్‌తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ గత నెల 26న జరిగిన కౌన్సిల్ సమావేశంలో అన్ని డివిజన్ల అభివృద్ధి పనులకు సమానమైన నిధులు కేటాయించాలని మున్సిపాలిటీ కమిషనర్ నర్సంపేట,జిల్లా కలెక్టర్ వరంగల్,జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థలు వరంగల్ గారికి విన్నవించినప్పటికీ ఫలితం లేదని అభివృద్ధి పనులు ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా ఉండాలని,అన్ని డివిజన్లకు సమానమైన నిధులు కేటాయించాలని గత వారం రోజుల క్రితం హైకోర్టును ఆశ్రయించామని,తెలంగాణ హైకోర్టు ప్రిన్సిపల్ సెక్రెటరీ పురపాలక సంఘం పరిపాలన విభాగం తెలంగాణ గారికి నాలుగు వారాల వ్యవధి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని,ప్రిన్సిపల్ సెక్రెటరీ నిధుల కేటాయింపు పై చర్యలు తీసుకోవాలని సూచించారని అన్నారు.అట్టి పత్రాలను శనివారం ప్రిన్సిపల్ సెక్రెటరీకి అందించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, పెండెం లక్ష్మీ రామానంద్, ఒర్సు అంజలి, అశోక్‌లు పాల్గొన్నారు.



ములుగు వార్త

# తాత్కాలిక రోడ్డుకు నాణ్యత అవసరం లేదా..?

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్**

**వెంకటాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త :** తాత్కాలిక రోడ్డుకు నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిన అవసరం లేదా అని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ అన్నారు. బిజెపి వెంకటాపూర్ మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి ఆధ్వర్యంలో శనివారం బూర్గుపేట వెళ్ళే తెగిపోయిన ఆర్ అండ్ బి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జవహర్ లాల్ మాట్లాడుతూ గత నెలలో కురిసిన భారీ వర్షాలకు మారేడు గొండ చెరువు కట్ట నాలుగు చోట్ల తెగి వచ్చిన వరద కారణంగా ఆర్ అండ్ బి రోడ్డు ఆనవాళ్ళు లేకుండా పోగా రాకపోకలు స్తంభించిపోయాయి. వరదకు కొట్టుకుపోయిన రోడ్డును ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణలో తాత్కాలికంగా రోడ్డు వేయడంలో నాణ్యతాప్రమాణలు పాటించలేదని ఆయన తెలిపారు. దీనితో ఒక్క రోజు కురిసిన వర్షానికి వచ్చిన వరద కారణంగా మళ్లీ తెగిపోయిందని ఆయన అన్నారు. తాత్కాలిక రోడ్డు వేయడంలో అధికారులు సరైన చొరవ తీసుకోకపోవడంతో అవగాహన లోపంతో కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా రోడ్డు వేశారని ఆయన ఆరోపించారు. నీరు బయటకు పోయే విధంగా వేసిన పైపుల నుంచి నీరు బయటకు పోకుండా ఎత్తులో ఉండటంతో తాత్కాలిక రోడ్డును వరద ముంచెత్తి కోతకు గురై తెగిపోయిందని అన్నారు. రోడ్డు రెండవ సారి తెగిపోవడంతో బూర్గుపేట తదితర గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాణ్యతతో ప్రణాళికాబద్ధంగా తాత్కాలిక రోడ్డు వేసి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని జవహర్ లాల్ డిమాండ్ చేశారు. లేకుంటే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిజెపి మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరి, ప్రధాన కార్యదర్శి గూడెపు సంతోష్, నాయకులు శ్రీధర్, సోనా సింగ్ తదితరులు ఉన్నారు.



## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఏదైనా జరిగితే అధికారులకు సమాచారం ఇవ్వండి**

**మంగపేట ఆగస్టు19, ప్రభాతవార్త** మంగపేట మండలంలో గత మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేకాధికారి తుల రవి మండల ప్రజలను కోరారు. ఇటీవలె కురుస్తున్న వర్షాలకు మండలంలోని లోతట్టు ప్రాంతాలైన పొదుమూరు గోదావరి ఒడ్డు, శనిగకుంట, గౌరారం వాగు లోతట్టు ప్రాంతాలను శనివారం మధ్యాహ్నం పరిశీలించారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, శిథిలావస్థకు చేరిన ఇళ్ళల్లో ఉండ వద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండలంలో ఏదైనా సంఘటన జరిగితే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి తుల రవి, మండల పరిషత్ అధికారి కర్నాటి శ్రీధర్, తహశీల్దార్ వీరస్వామి, మండల పంచాయితీ అధికారి పి.శ్రీనివాస్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కుమారస్వామి, సంబంధిత పంచాయితీ కార్యదర్శులు హీరూనాయక్, రూప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం

**18సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేసుకోవాలి**



**మంగపేట ఆగస్టు19, ప్రభాతవార్త** మంగపేట మండలంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని మంగపేట తహశీల్దార్ బైరి వీరస్వామి అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత శనివారం విలేకరుల సమావేశాన్ని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. మంగపేట మండలంలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని అందులో బాగంగా ఈనెల చివరిలో శనివారం, ఆదివారం, సెప్టెంబర్ మొదటి శనివారం, ఆదివారం గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చేది ఎన్నికల సీజన్ కాబట్టి గ్రామాల్లో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని ఏసమస్య ఉన్నా తన దృష్టికి తీసుకు వస్తే వాటిని పరిష్కరిస్తామని తహశీల్దార్ పేర్కొన్నారు. అదే విధంగా విలేకరులు తమ విధులకు సహకరించాలని ఆయన కోరారు.

## జగదీశన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్**



**ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ములుగు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దివంగత కుసుమ జగదీశ్ ప్రథమ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 20న ములుగు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిఆర్ఎస్ జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని ఆయన తెలిపారు.

# ములుగులో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

**ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** రామప్ప ఫొటోగ్రఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో శనివారం ప్రపంచ ఫొటో గ్రఫీ దినోత్సవ వేడుకలు సంఘం అధ్యక్షులు కందుల రవీంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాలాజీ నిరంజన్ ఫొటో స్టూడియో ముందు జాతీయ రహదారిపై శనివారం ఫొటోగ్రఫీ పితామహుడు డాగూర్ చిత్రపటానికి ఫొటోగ్రాఫర్స్ పూలమాల వేసి, కేక్ కట్ చేశారు. చిరకాల మధుర స్మృతులను బాహ్య ప్రపంచానికి అందించే కెమెరాను అందించిన మహానుభావుడు డాగురే అని వారన్నారు. ఫొటోగ్రఫీ వృత్తిని నమ్ముకొని ఎంతో మంది జీవిస్తున్నారని, వారంత డాగూరేను స్మరించుకోవాలని కోరారు. అనంతరం ఫొటో గ్రాఫర్లు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో రామప్ప అసోసియేషన్ ఫొటోగ్రాఫర్లు కందుల రవీందర్, జక్కుల సదానందం, కుసుమ రాజు, అజ్మీర వెంకట్, పాలియాత్ రాజు, బాలినియుగెందర్, మాట్ల సంపత్, బబ్లి, వాంకుడోతు రాజు నాయక్, చుంచు రమేష్, అరికెల రాజేందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## డీఈఓను సన్మానించిన ఎస్ఎంసీ



**జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు**

**ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :** ఇటీవల ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా పాల్గొన్న నూతన జాతీయ విద్యా విధానం సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్న ఏకైక జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని అని స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, జడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు శనివారం శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌కు హాజరైన సందర్భంగా ఎస్ఎంసీ, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ చీకుర్తి రమేష్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి ములుగు జిల్లాలో విద్యారంగాన్ని ప్రత్యేక శ్రద్ధతో ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు. గతంలో పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రంలోనే 5వ స్థానం సాధించారని, గడిచిన విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియెట్ ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి సాధించారని ఆయన తెలిపారు. ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ నిత్యం జిల్లాలోని పాఠశాలలను పర్యవేక్షిస్తూ ఉపాధ్యాయులను, విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యాభివృద్ధికి పాటుపడుతున్నారని ఆయన అన్నారు. డీఈఓ చేసిన సేవలకు గుర్తింపుగా భారతదేశ రాజధాని ఢిల్లీ జరిగిన విద్యా సదస్సుకు రాష్ట్రంలో నుండి ములుగు డీఈఓకు ఆహ్వానం రాగా ఆయన హాజరు కావడం మనందరికి గర్వకారణమని రమేష్ తెలిపారు. కాగా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులు డీఈఓకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ మహేందర్, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, సభ్యులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మంగపేటలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



**మంగపేట ఆగస్టు19, ప్రభాతవార్త** మంగపేట మండల కేంద్రంలోని మహవీర్ ఫోటో స్టూడియో ఆవరణలో శనివారం ఘనంగా ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా ఫోటో పితామహుడు లూయిస్ దాగోరే చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు.

ఈసందర్భంగా ఫొటో గ్రాఫర్స్ అసోషియేషన్ గౌరవ అధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టుక నుండి చావు వరకు ఫొటోకి ఉన్న ప్రాముఖ్యత సమాజంలో ఉందన్నారు. ఫొటో వృత్తిలో ఉన్న యజమానులను ప్రభుత్వం గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని ఆయన కోరారు. అనంతరం ఫొటో గ్రాఫర్స్ అందరూ కలిసి కేక్ కట్ చేసి ఆయన చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ఆర్గనైజర్ అక్కపెల్లి రాజేష్, మండల అధ్యక్షులు అక్కపెల్లి నరేష్, ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి కార్తిక్, ఫొటోగ్రాఫర్స్ శివనేని మహేష్, ఉగ్గమళ్ళ గణేష్, తాటి కమలాకర్, గొడిశాల శ్రీకాంత్, మాటూరి సాయి, గూడూరు ప్రవీణ్, గూడెపు శ్రావణ్, వంగరి విశ్వనాథ్, వడ్లకొండ సాయిరాజ్, పల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి

**ప్రభుత్వ పాఠశాలలను వినియోగించుకోవాలి**

**పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌కు తప్పక హాజరుకావాలి**

**ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం**

**ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని**



**వెంకటాపూర్, ఆగస్టు 19, ప్రభాతవార్త :**
తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో శనివారం సూ క్ల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ జనగాం బాబురావు అధ్యక్షతన జరిగిన పేరెంట్స్-టీచర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈఓ తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో విద్యార్థుల ప్రగతి పై సమీక్షించారు. సమావేశంలోనే పేరెంట్స్ ముందు విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీషు పాఠ్యాంశాలను చదివించారు. పాఠశాల పనితీరు చాలా బాగుందని, జడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బోధన మంచిగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు. పాఠశాలలకు స్కావెంజర్లు లేక ఇబ్బందులు జరుగుతున్నాయని వారు డీఈఓను కోరగా వీలైనంత త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు నియమించబడతారని అన్నారు. అనంతరం డీఈఓ జి. పాణిని మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు ప్రతిరోజు రెగ్యులర్‌గా పంపించాలని, ఏ విధంగా అభ్యసిస్తున్నారో తెలుపుకోవాలని, ప్రతిరోజు విద్యార్తుల చదువుకై కొంత సమయం కేటాయించాలని కోరారు. తమ పిల్లలకు మంచి చదువును అందిస్తే వారు భవిశ్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఎన్ని పనులు ఉన్నప్పటికీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి విధిగా హాజరుకావాలని ఆయన సూచించారు. విద్యార్థుల ప్రగతిని, మధ్యాహ్న భోజనం పై ఉపాధ్యాయులతో చర్చించి తగిన సలహాలు సూచనలు ఇవ్వాలని డీఈఓ తెలిపారు. విదా ్యర్థులు పాఠశాల నుండి ఇంటికి వచ్చినాక చరవాణిలు ఇవ్వకూడదని, ఒకవేళ చరవాణి ఇవ్వాల్సి వస్తే పిల్లలు ఫోన్లో ఏం చూస్తున్నారో గమనించాలని ఆయన అన్నారు. విద్యాశాఖ గతంలో ప్రాథమిక పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమం ప్రవేశపెట్టిన విధంగానే ఉన్నత పాఠశాలల్లో కూడా ఉన్నతి కార్యక్రమం ప్రవేశపెట్టేందుకు సుముఖంగా ఉందని ఆయన తెలిపారు. పాఠశాలల యొక్క పరిస్థితి గతంలో కంటే ఇప్పుడు చాలా మెరుగ్గా ఉన్నాయని, మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నారని ఆయన వివరించారు. విద్యార్థులకు బోధన ఇంగ్లీషు మీడియంలో బోధిస్తూ ఇంట్రాక్టివ్ ఫ్లాట్ పా ్యనెల్ ద్వారా బోధించడం వలన పూర్తిగా అర్థమయ్యే విధంగా ఉంటుందని డీఈఓ పాణిని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠ్యపుస్తకాలతో పాటు లైబ్రరీ పుస్తకాలు చదువాలని, క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పైసా ఖర్చు ఉండదని, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, 2 జతల యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం పెడుతూ ఉపాధ్యాయులు మంచి బోధన చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్‌లు చీకుర్తి రమేష్, మహేందర్, కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, సీనియర్ ఉపాధ్యాయులు ఫిరోజ్, సాంబయ్య, అంబేద్కర్, కిరణ్ కుమార్, మహేష్, జూనియర్ అసిస్టెంట్ సత్యం, పీఈఓటి నాగేందర్, ఓదెలు వేణుగోపాల్, ప్రవీణ, సుమలత, సీఆర్పీ కుమార్ పాడియా మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓటర్లకు ఓటే వజ్రాయుధం

**-జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్**



**మరిపెడ, ఆగస్టు19, ప్రభాతవార్త**
ప్రతి మనిషి తమ వజ్రాయుధం లాంటి ఓటును ప్రజాసేవ చేసే వారికి ఓటువేసి సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలో ఎన్నికల సంఘం ఆదేశానుసారం 18సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు అయ్యే విధంగా అవగాహన కల్పిస్తూ 5కే రన్‌ను తొర్రూరు డిఎస్పి వెంకటేశ్వరబాబుతో కలసి బెలూన్స్ ఎగురవేసి అట్టహాసంగా ప్రారంభించారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.10వేలు, ద్వితీయ బహుమతిగా రూ.6వేలు, తృతీయ బహుమతిగా రూ.4వేలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు 18సంవత్సరాలు నిండిన యువతియువకులు విధిగా ఓటురుగా నమోదు చేసుకోవాలన్నారు. అప్పుడే తమకు నచ్చిన నాయకున్ని ఎన్నికల్లో ఎన్నుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సైదులు, ఎంపిడివో దన్‌సింగ్, మరిపెడ సిఐ రాజు, మున్సిపల్ కమీషనర్ రాజు, ఇంచార్జ్ ఎంపివో రామకృష్ణ, నర్సింహులపేట ఎంపిడివో సత్యనారాయణరెడ్డి, ఆర్ఐ భూక్య నంద తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ

**60మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ**

**21న లాటరీ పద్ధతిన ఎంపిక ప్రక్రియ పూర్తి**

**వెల్లడించిన జిల్లా ఎక్సైజ్ అధికారి వేముల శ్రీనివాస్**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు సంబంధించిన మద్యం దుకాణాల టెండర్లు శనివారంతో ముగిసినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి వేముల శ్రీనివాస్ తెలిపారు. రెండు జిల్లాలకు కలిపి 60దుకాణాలకు గాను మొత్తం 2,068 దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. 2021-23 మద్యం దుకాణాల లీజు కాలానికి సంబంధించిన టెండర్లలో 1999దరఖాస్తులు రాగా 2023-25లీజు కాలానికి సంబంధించి 2,068దరఖాస్తులు వచ్చినట్లు వారు తెలిపారు. ఈదరఖాస్తులలో మల్లంపల్లి మద్యం దుకాణంనకు సంబంధించి అత్యధికంగా 120దరఖాస్తులు రాగా తర్వాతి స్థానాల్లో జంగాలపల్లికి 85, చెల్పూర్, మొగుళ్లపల్లి మద్యం దుకాణాలకు 70కి పైగా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇట్టి మద్యం షాపులకు రేపు అనగా 21 సోమవారం జరిగే లాటరీ పద్ధతిలో ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వీడియోగ్రఫీతో జరుగుతుందన్నారు. లాటరీ పద్ధతిలో ఎంపికయ్యే దరఖాస్తుదారులు డిసెంబర్1 2023నుండి నవంబర్ 1 2025వరకు మద్యం దుకాణాలు నిర్వహించుకోవచ్చన్నారు. లాటరీ పద్ధతిలో ఎంపికయ్యే దరఖాస్తుదారులు మొదటి వాయిదా 1/6వంతు ఎక్సైజ్ టాక్స్‌ను అదేరోజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. మద్యం షాపునకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారుడు లేదా వారి తరపున హాజరయ్యే ప్రతినిధులు ఉదయం 10గంటలకు సింగరేణి ఫంక్షన్ హాల్(కృష్ణకాలనీ) భూపాలపల్లి నందు హాజరు కావాలన్నారు. గెజిట్ సీరియల్ నెంబర్‌ను అనుసరించి విడతల వారీగా దరఖాస్తుదారులను హాల్లోనికి అనుమితించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు/ప్రతినిధులు ఎంట్రీ పాస్‌ను తప్పనిసరిగా తీసుకొని రావలసి ఉంటుందన్నారు.

# కేయూలో ప్రపంచస్థాయి పరిశోధన




**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 19 ప్రభాతవార్త :**
ప్రపంచస్థాయి పరిశోధన కేయూలోజరుగుతుందని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్‌లో శనివారం ఉదయం రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన 48వ వ్యవస్థాపన దినోత్సవం, న్యాక్ సక్సెస్ మీట్‌లో బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఎన్నో చర్చలకు కేయూ వేదిక కావాలని, దక్షిణ భారతదేశంలోనే ఒక గొప్ప విశ్వవిద్యాలయంగా వెలుగుతుందని, రాబోయే రోజుల్లో ఒక రోడ్‌మ్యాప్‌తో ముందుకు పోవాలని, న్యాక్ ఏ+ గ్రేడింగ్ అందరి సమిష్టి విజయం అని, సంఘర్షణలోనే ఒక సమాధానం వస్తుందని, మానవ వనరులను సక్రమంగా వాడుకుని యూనివర్శిటీని ముందుకు తీసుకపోతానని, కేయూ దేనీలోను తీసిపోదు అని మన సేవలకు మార్కెట్ చేసుకోవాలన్నారు. అనంతరం న్యాక్ పూర్వపు సంచాలకులు ఆచార్య వి.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ గొప్పదైన చరిత్ర కేయూ కలిగి ఉందని, ఈ విశ్వవిద్యాలయ స్థాపన ఈ ప్రాంత వెనుకబడిన గ్రామీణ విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడానికి స్థాపించబడిందని, విద్యార్థులుఈ గడ్డ చరిత్ర తెలుసుకోవాలని, నాణ్యమైన విద్య పొందడం విద్యార్థుల జన్మహక్కు అని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన శాతవాహన విశ్వవిద్యాలయ విశ్రాంత వైస్‌చాన్సలర్ ఆచార్య మహ్మద్ ఇక్బాల్ అలీ, రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, ఆచార్య ఎస్.నరసింహచారి మాట్లాడారు. కార్యక్రమంలో విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎం.కిష్టయ్య, ఆచార్య ఎ.సదానందం, ఆచార్య పి.ఇంద్రసేనారెడ్డి, ఆచార్య చిలక సంజీవ, ఆచార్య విజయలక్ష్మి, అడ్జెంక్ట్ ఆచార్యులు ఆచార్య ఎస్.రాంరెడ్డి, ఆచార్య పి.కృష్ణమాచారి, విశ్రాంత బోధనేతర సిబ్బంది కార్యదర్శి డాక్టర్ ఎ.నాగేశ్వర్‌రావు, శ్రీధర్‌కుమార్ లోద్, బోధనేతర సిబ్బంది, కార్యదర్శి వల్లాల తిరుపతి, వివిధ విభాగాల బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను గెలిపిస్తే మన ఆస్తులన్నీ ధరణిలో నుంచి మాయమవుతాయ్..!

**పేపర్ల లీకేజీ పరీక్షలు లేవుగానీ మద్యంకు మాత్రం టెండర్లు..!!**

**-మద్యంవ్యాపారంగా వచ్చే నిధులతో బీసీ బంధు, దళితబంధు**

**- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జనగామ మండలంలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రచార వాహనం శనివారం మండలంలోని పసరమడ్ల గ్రామ పరిధిలోకి చేరుకోగా భారీ ఎత్తున బైక్‌ర్యాలీతో వారిని కలిసి అక్కడినుంచి శామీర్‌పేట గ్రామం నుంచి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. అనంతరం నివాసం వద్ద జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. అనంతరం అక్కడినుంచి జనగామ ఆర్ అండ్ బి అతిథిగృహం నుంచి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అక్కడినుంచి భ్రమరాంబ కన్వెన్షన్ హాల్‌కు చేరుకుని జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షునిగా ప్రమాణస్వీకారం చేసి అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారం మన చేతుల్లోనే ఉందని, కేసీఆర్‌ను దేవుడు కూడా క్షమించడని, మూడునెలల ముందు మద్యంషాపుల దరఖాస్తులతో యవకులను నట్టేటా ముంచుతున్నాడని విమర్శించారు. పేపర్ల లీకేజీ పరీక్షలు లేవుగానీ మద్యంకు మాత్రం టెండర్లు ఉన్నాయని ఎద్దేవా చేశారు. మద్యం వ్యాపారం పరంగా వచ్చే నిధులతో బీసీ బంధు, దళితబంధు ఇస్తు ఎన్నికల సమయంలో దోచుకున్న లక్షల కోట్లను ఓట్లకు పంచి గద్దెనెక్కాలని చూస్తున్నాడని జాగ్రత్తగా ఉండాలని కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో 50వేల మెజార్టీ ఇవ్వాలని, కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటేనని అందుకే కవితను జైల్లో పెట్టలేదన్నారు. జనగామలో సోనియా, రాహుల్‌గాంధీ సేర్వేల మేరకు కోరుకున్న అభ్యర్థికే ఎమ్మెల్యే టికెట్ వస్తుందని, టీఆర్ఎస్ వచ్చిన జాబితా వారం రోజుల తరువాత మన జాబితా కూడా వస్తుందన్నారు. మళ్లీ కేసీఆర్‌ను గెలిపిస్తే మన ఆస్తులన్నీ ధరణిలో నుంచి మాయమవుతాయన్నారు. ఏ హోదాలో ఉన్నా మీ అందరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానన్నారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షుడుగా చేసిన అధిష్టానానికి ధన్యావాదాలు తెలియచేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మండలాల్లో పర్యటిస్తానని, కాంగ్రెస్‌పార్టీ మూడు నియోజకవర్గాల్లో విజయం సాధించే దిశగా ప్రతీ కార్యకర్త కృషిచేయాలని తెలిపారు. సమావేశంలో పాలకుర్తి ఏసీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ కంచరాములు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ గనిపాక మహేందర్, జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులస్తులకు గొడుగులు పంపిణి చేసిన రాజనాల



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని స్టేషన్‌రోడ్, పోస్టఆఫీస్ చౌరస్తా జేపిఎస్ రోడ్డు చౌరస్తాలో రోడ్డుమీదే తమ కుటుంబాల అవసరాల కోసం కురుస్తున్న వర్షాలు సైతం లెక్కచేయకుండా వ్యాపారం చేస్తున్న చిరు వ్యాపారస్తులను చూసి చలించిపోయి తన వంతు సహాయంగా మంత్రి కేటిఆర్ పేరుతో కూడిన గొడుగులను చిరువ్యాపారస్తులకు పంపిణి చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, అభిలాష్, కార్తిక్, శ్రావణ్, సంజయ్, మట్టెవాడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలకు బియ్యం వితరణ



వరంగల్ ఆగష్టు 19 ప్రభాతవార్త:
గ్రేటర్ వరంగల్ మహానగరం 33వ డివిజన్లో ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాలకు సాకారాసి కుంట కాలనీ వాసులు జలమయంలో ఇబ్బంధులకు గురయ్యారు. కలువ హరి నారాయణ, బిజెపి వరంగల్ తూర్పు కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా దాత్రుత్వంతో బిజెపి ఎస్సీమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు జిలకర వీరస్వామి ఆధ్వర్యంలో పేదలకు ఇంటికి 5 కిలోల బియ్యం చొప్పున పంపిణీ చేశారు. అధికార బి.ఆర్.ఎస్ ఎర్టీ నాయకులు కొన్ని చోట్ల నీటమునిగిన వారికి ఇప్పటివరకు ఎటువంటి సహాయం అందించలేదని దాతల సహాయంతో ప్రజలకు చేయొతను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కోలకోట్ల రవి, పట్ల సాగర్, కలువల రాహుల్, స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

## పరకాల సెగ్మెంట్‌లో ఎన్నికల సందడి

### రథయాత్రలతో ప్రచారం మొదలైంది

(పరకాల-ప్రభాతవార్త)
పరకాల నియోజకవర్గంలో ఎన్నికల సందడి రాజుకుంది.ఆయా పార్టీల మేనిఫెస్టోలతో రథయాత్ర శుక్రవారం మొదలైంది.పరకాల సెగ్మెంట్‌లో టిటిడిపి అభ్యర్థి ప్రచారం పరకాల పట్టణానికి చేరుకుంది.ప్రధాన రహదారిపై కరపత్రాలు పంపిణీ చేస్తూ ఆ పార్టీ అభ్యర్థిగా గన్నోజు శ్రీనివాస చారి ప్రచారం నిర్వహించారు.తదనంతరం పరకాల మండలంలోని మల్లక్కపేట శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార రథయాత్ర ప్రారంభించింది.పట్టణంలోని లక్ష్మణ్ బాపూజీ,అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు ప్రచార పర్వానికి శ్రీకారం చుట్టారు.ఆ రెండు కూడా తమ మేనిఫెస్టోలలోని హామీల ఫ్లెక్సీలతో ప్రచారం చేపట్టడం గమనార్హం.అయితే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే ప్రచార పర్వం మొదలు కావడంతో ప్రజలు ఆసక్తిగా ఆయా పార్టీల హామీలను పరిశీలించడం విశేషంగా మారింది.ఆయా పార్టీల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.అయితే కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రథయాత్రతో పాటు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.



# ఏజెన్సీ విద్య అనాథే

### గిరిజన మంత్రికి యంపికి ఎమ్మెల్యేకు పట్టింపు ఏది

### ఉప్యాయుల కోసం రోడ్డెక్కిన గిరిజనులు

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్
ఏక్కడైతే విద్యాబివృద్ధి జరుగుతుందో అదేశం అన్ని విదాలుగా అబివృద్దిలో ముంద వరుసలో ఉంటుంది.అందుకోసం ప్రభుత్వాలు విద్యాబివృద్దికి ఎక్కువ నిదులు కెటాయించి అందిరికి చదువు దగ్గరకుచేర్చాల్సి ఉండగా అందుకు బిన్నంగా ఏజెన్సీలో చదువుల నడకలు నత్తనడకగా సాగుతూ అనాథగానే ఉంది .అసలు గిరిజనులు ప్రదానంగా అదివాసీలు తమ పిల్లలను బడికి కాకుండా తమతో పనులకు తీసుకుని పోవడానికే అదికప్రాదాన్యత ఇస్తారు. అందుకు కారణం కూడాలేక పోలేదు నిరక్షరాస్యులు కావడం వల్ల చదువు ప్రాదాన్యత తెలియక పోవడంతో చదువుల వైపుగా తల్లిదండ్రుల దృష్టి చెప్పుకోదగ్గ స్థాయిలో లేదనే చెప్పుకోవాలి .అయితే మైదాన ప్రాంతంలోని గిరిజనులు అనేకమంది ఏజెన్సీలోకి వలసలు రావడంతో వారి పిల్లలను చూసి ఏజెన్సీలోని గిరిజనులు కూడా తమ పిల్లలను బడికి పంపడం ప్రారంబించారు.ఇందులో అర్దికంగా ఉన్న గిరిజనులు తమ పిల్లలను ప్రవేట్ పాఠశాలలకు పంపిస్తుంగా మరికొందరు ప్రభుత్వగురుకులాలలో చేర్పిస్తున్నారు.ఎక్కడ సీటు రాని విద్యార్దులు అదేవిదంగా 5నుంచి 9ఏండ్ల పిల్లలు స్థానికంగా ఉండే పాఠశాలలకు వెళ్లుతున్నారు.ఈపిల్లలకు విద్యను అందించడంలో పాలకులు ప్రత్యేక శ్రద్ద కనబర్చక పోవడంతో చదువుకుదూరమై ఇతర పనులకు పోవాల్సి వస్తుంది.ఒకవైపు ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికోసం బారిగా నిదులను విడుదలచేశామని చెబుతున్నప్పట్టికి ఏజెన్సీలో విద్యకొరత ఎందుకు ఉంటుందో చెప్పాలి. బలవంతగానే బడికివస్తున్న గిరిజన పిల్లలను తీర్చిదిద్దాల్సిన బాద్యత ఉపాద్యాయులది కాని విద్యను బోదించే ఉపాద్యాయులే లేకపోతే అ గిరిజనబిడ్డలకు ఎవ్వరు విద్యను అందిస్తారు. ఎప్పుడు వాళ్లు బాహ్యప్రంచంలోకి వస్తారు. అనేదానికి ప్రభుత్వమే సమాదానం చెప్పాలి.

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని మిర్యాలపెంట లోని యుపిఎస్‌లో పాఠశాలలో 30మంది విద్యార్దులు ఉన్నారు. అందరూ గిరిజన విద్యార్దులే. ఇక్కడ ఇద్దరు ఉపాద్యాయులు పనిచేస్తున్నారు. 1నుండి 5వతరగతివరకు విద్యార్దులు ఉన్నారు. ఈవిద్యార్దులకు విద్యను సంపూర్ణంగా అందించలేకపోతున్నారు ఈలాంటి సమయంలో ఇద్దరిలో ఒకరిని డిప్యూటేషన్ పై పెద్దవంగరకు పంపించారు.పంపిస్తే పంపించారు కాని మరొకరిని ఇక్కడ నియమించి పంపిస్తే ఇబ్బంది ఉండేది కాదు.ప్రస్తుతం ఒక్కరే ఈ 30మందికి విద్యను 1నుండి 5వతరగతి వరకు బోదించడం సాద్యమవుతుందా అనేది అలోచించాల్పిన అదికారులు తమ ఇస్టాను సారంగా వ్యవహరించడం వల్ల గిరిజనపిల్లలు విద్యకు దూరమై కూలిపనికి దగ్గరకావాల్సి వస్తుంది.దాదాపు ఏజెన్సీలోని 90శాతం యుపిఎస్‌లలోఉప్యాయుల కొరత దండిగానే ఉంది.విద్యకోసం ప్రభుత్వమే భరించి, బాహ్యప్రంచంకు బహుదూరంగా ఉన్న గిరిజన పిల్లల జీవితాలలో అక్షరవెలుగులు నింపాల్సి ఉంది.పలుగు పారకు బదులు పలకా బలం పట్టించాల్సిన బాద్యత పాలకులపైన అదికారులపైన ఉంది. జిల్లా గిరిజన జిల్లా వెనకబడిన ఈ జిల్లాకు ప్రభుత్వం పుష్కంగానే నిదులు వస్తున్నాయని గిరిజన ప్రజాప్రతినిదులు అదికాలరులు చెబుతూనే ఉన్నారు.

అ నిదులనుండి ఈ గిరిజన బిడ్డల చదువుకోసం కొంతైనా కెటాయించలేరా? ఏజెన్సీలోని అనేక పాఠశాలల్లో ఉపాద్యాయులకొరత ఉన్నప్పటికి విద్యార్దుల తల్లిదండ్రులు రోడ్డుఎక్కలేదు. కాని మిర్యాలపెంటగ్రామస్తులు మాత్రం తమ పాఠశాలకు ఉపాద్యాయులుకావాలని డిప్యూటేషన్‌పై వెళ్లిన ఉపాద్యాయురాలును వెనక్కి రప్పించాలి లేదంటే మరొకరినైనా నియమించాలని రొడ్డుపై విద్యార్దులతోపాటు పిల్లలఉతల్లిదండ్రులు బైఠాయించి నినాదాలు చేశారు రెండు రోజులుగా విద్యార్దులు ఎవ్వరూ పాఠశాలకు పోవడంలేదు.ఇంత జరుతున్నా, కలెక్టర్‌గాని డిఇఓగాని పట్టించుకోక పోవడంపై గిరిజనులు మండిపడుతున్నారు.మీ పిల్లలకు ఇదే పరిస్థితి వస్తే ఏర్పడితే స్పందించరా..అంటూ పిల్లల తల్లిదండ్రులు గిరిజన మంత్రిని,యంపిని, ఎమ్మెల్యేను, జడ్‌పి చెర్మన్‌ను గిరిజన విద్యార్దుల తల్లిదండ్రులు సూటిగా ప్రశ్నించారు.






## నాలాలపై అనధికారిక నిర్మాణాల తొలగింపులో వేగం పెంచండి

### బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా

### నాలాపై వరద ప్రభావిత ఎఫ్‌టిఎల్ పరిధిలోని నిర్మాణాల తొలగింపు పరిశీలన



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ఆయా ప్రాంతాల పరిధిలోని నాలాలపై అనాధికారిక నిర్మాణాల తొలగింపులో వేగం పెంచాలని కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జీడబ్ల్యూఎంసీ పరిధిలోని నయింనగర్ నాలాపై అనుమతి లేకుండా ఎఫ్‌టిఎల్‌లో ఉన్న నిర్మాణాల తొలగింపును పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల టాస్క్‌ఫోర్సు కమిటీల సూచనల మేరకు జీడబ్ల్యూఎంసీ టౌన్ ప్లానింగ్ రెవిన్యూ, పోలీస్ ఇగిరేషన్ ఎన్‌ఫోర్స్మెంట్ టీం ద్వారా గ్రేటర్ వరంగల్‌లోని నాలాలపై నీటి వరద ప్రభావిత ప్రాంతాల్లో అనాధికారికంగా ఉన్న అనేక నిర్మాణాలు తొలగించి భవిష్యత్‌లో భారీ వర్షాలకు వరద భారీ వర్షాలకు వరద భారిన పడకుండా చర్యలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. వరద నీటిలో మునగడం వల్ల టెక్నికల్ కమిటీ నివేదిక మేరకు ప్రభావిత ప్రాంతాల్లో అనాధికారిక నిర్మాణాలు తొలగిస్తున్నామని ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. కమీషనర్‌తో పాటు స్థానిక కార్పొరేటర్ చాడా స్వాతి, సిటీ ప్లానర్ వెంకన్న, జీడబ్ల్యూఎంసీ, రెవిన్యూ పోలీస్, ఇరిగేషన్, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేయడం ప్రామనికంగా భావించాలి

### ఓటర్లకు అవగాహన కల్పించడం యజ్ఞంలా భావించాలి

### శ్రీనివాసరావు అభినందించిన జిల్లా యంత్రాంగం

వరంగల్ ఆగష్టు 19 ప్రభాతవార్త:
ఓటు వేయడం ప్రామనికంగా భావించి ఓటర్లకు యజ్ఞంలా భావించి అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఏవివి కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం కన్వీనర్ కోడిమాల శ్రీనివాస రావును హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, గౌరవ వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ లు ప్రత్యేకంగా అభినందించారు. శనివారం హణ్మకొండ జిల్లా అధికారులు నిర్వహించిన ఓటర్లు చైతన్యం ఐ ఓట్ ఫర్ షూర్ (నేను కచ్చితంగా ఓటు వేస్తాను) ఘనంగా నిర్వహించిన ర్యాలీలో కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఓటర్ సింబల్‌తో పాల్గొన్నారు. ఈ ఓటర్ సింబల్ ప్రతి ఒక్కరిని ముఖ్యంగా అధికారులను ఆకర్షించాయి వీటిని తయారుచేసిన ఎన్ఎస్ఎస్ అధికారి శ్రీనివాసరావును వాలంటరీలను ప్రతి ఒక్కరూ మెచ్చుకున్నారు.

రాబోయే ఎన్నికల్లో అర్హత కలిగిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి ఓటర్ నిర్వహిస్తామని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఒ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త



## ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీకి ఆహ్వానం

*జనగామ టౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త :*

ఇంటర్ పూర్తయిన విద్యార్థులనుంచి ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ కోర్సుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.హరిప్రియ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కెమిస్ట్రీ విభాగంలో ప్రభుత్వం అనుమతి ఇచినచందని తెలియచేశారు. ఈనెల 21నుంచి 23వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, 23న సీట్లు కేటాయిస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు జనగామ మండలం శామిర్‌పేటలోని గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సంబంధిత ధ్రువపత్రాలతో ఇంటర్‌లో బైపీసీ, ఎంపీసీలో 40శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన ఆసక్తిగల మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర డిగ్రీ కోర్సులకు మా కళాశాలలో సంప్రదించాలని, ఇతర వివరాలకు 8897538351 / 9949698695 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## ఓటుహక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలి




*పాలకుర్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త :*

రాజ్యాంగం కల్పించిన ఓటుఅనే వజ్రాయుధాన్ని హక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని పలువురు అన్నారు. రాష్ట్ర ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ జనగామ ఆదేశంతో శనివారం నియోజకవర్గకేంద్రంలోని రాజీవ్ చౌరస్తానుంచి రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో 5కెరన్ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు. నేను ఖచ్చితంగా ఓటువేస్తాను అనే నినాదంతో నియోజకవర్గకేంద్రంలో 5కె రన్ నిర్వహించామన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్‌లు శ్రీనివాస్, అంజయ్య, వినోద్‌కుమార్, మహేందర్, రవీందర్‌రెడ్డి, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ ఎం.రామారావు, సీఐ డి.విశ్వేశ్వర్, ఎస్ఐ శ్రీకాంత్, సర్పంచ్‌లు యాకాంతరావు, సుధాకర్, డీటీ రాకేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ వేడుకలు

*తరిగొప్పుల, ఆగస్టు 19 ప్రభాతవార్త :*

184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో తరిగొప్పుల మండల ఫోటోగ్రాఫర్స్ అధ్యక్షుడు నామ్ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి యాదగిరి యాదవ్, కుటుంబ భరోసా బాధ్యుడు మెర్గోజు సుధాకర్, కుమార్, తిరుమలేశ్, వినయ్, మహేష్, రమేష్, సాయి, మధు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



# మా నిధులిచ్చి గ్రామాన్ని ఆదుకోండి

### - జీపీ వద్ద గ్రామస్తుల ధర్నా

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త :*

తమ గ్రామానికి చెందిన నిధులను ఇవ్వాలని మండలంలోని విశ్వనాథపురం గ్రామస్తులు జీపీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనుమాల మల్లేశం మాట్లాడుతూ జనాభా లెక్కల ప్రకారం ప్రతినెలా తమ గ్రామానికి రావాల్సిన ఎస్ఎఫ్‌సీ అలాగే సెంట్రల్ ఫైనాన్స్ నిధులు ఇప్పటివరకు మొత్తం 13లక్షల నిధులు నూతంగా ఏర్పడిన చంద్రుతండా జీపీ ఖాతాలో పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తమ గ్రామానికి సంబంధించిన నిధులను తమకు ఇప్పించాలని గత నాలుగు సంవత్సరాలుగా ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చుట్టు తిరిగినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. కలెక్టర్ కార్యాలయం చుట్టు తిరిగినా అధికారులు కూడా ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.



అదేవిధంగా గృహలక్ష్మి పథకంలో భాగంగా దాదాపు 1100మంది జనాభా కలిగిన తమ గ్రామానికి కేవలం పదిమంది లబ్ధిదారులను ఎంపికచేసి 500మంది జనాభా కలిగిన చంద్రు తండా గ్రామానికి 15మంది లబ్ధిదారులను ఎంపికచేసి అధికారులు తమ గ్రామంపై వివక్షచూపుతున్నారని ఆవేదన వ్యకతంచేశారు. తమ గ్రామ నిధులు తమకు ఇప్పించకపోతే రానున్న ఎనినకల్లో ఓట్లు అడగడానికి వచ్చే రాజకీయనాయకులను అడ్డుకుంటామని హెచ్చరించారు. అధికారులు వెంటనే స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు కంజెర్ల యాదగిరి, చిలగాని కట్టమల్లు, ఓర్సు శ్రీను, కంజెర్ల అశోక్, ములుగూరి రాంబాబు, గుర్రపు కొమురయ్య పాల్గొన్నారు.

## ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి

### - ఆర్డీవో వాసం రామ్మూర్తి

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 19 ప్రభాతవార్త :*




ప్రతీ ఒక్కరు ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో వాసం రామ్మూర్తి తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ అలాగే జిల్లా ఎన్నికల అధికారి జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఆర్డీవో రామ్మూర్తి ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో 5కె రన్ నిర్వహించారు. ఈ పరుగులో నియోజకవర్గంలోని విద్యార్థులు 18సంవత్సరాలు దాటిన ఓటర్లు, యూత్‌పిల్లలు, ఎన్‌సీసీ విద్యార్థులు 300మందితో 5కె రన్ కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో నేను కచ్చితంగా ఓటువేస్తా అనే నినాదంతో ఓటుహక్కు ప్రాధాన్యత గురించి అవగాహన ర్యాలీ పరుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ పరుగు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్దనుంచి బస్టాండ్, రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదుగా శివునిపల్లి వివేకానంద విగ్రహం అండర్ బ్రిడ్జినుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏసీపీ శ్రీనివాసరావు, సీఐలు అల్లెరాఘవేందర్, ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐలు నాగరాజు, హరికృష్ణ, ఆర్ఐలు అర్జున్, రవీందర్ పాల్గొన్నారు.

## లూయిస్ డాగు రేకు ఘననివాళి

*పాలకుర్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త :*

ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురేకు ఘననివాళులర్పించారు. మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో లూయిస్ డాగు రే చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించాఉ. ఈకార్యక్రమంలో మండల ఫోటోగ్రాఫర్లు జీడి సంజయ్, పట్టూరి శ్రీనివాస్, బొమ్మగాని ప్రదీప్, రాపోలు రాంబాబు, నరేష్, శ్రీనివాస్, శ్రీనివాస్, లక్ష్మణ్, సంతోష్, శ్రీకాంత్, మహేశ్, సతీష్, అశోక్, మధు, శేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పాలకుర్తి సీనియర్ ఫోటోగ్రాఫర్ రాపోలు లక్ష్మణ్‌కు జనగామ జిల్లా కేంద్రంలో సన్మానం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోలి ప్రకాష్; సంజయ్, ప్రదీప్, రాపోలు రాము, శ్రీనివాస్, నరేష్, సంతోష్, శ్రీకాంత్, అశోక్, మహేష్‌బాబు, శేఖర్ పాల్గొన్నారు.



## సేవారంగంలో ఆర్యవైశ్యులు ముందంజ

*జఫర్‌గడ్, ఆగస్టు 19 ప్రభాతవార్త :*



ఆర్యవైశ్యులు సేవారంగంలో ఎప్పుడైనా ఎక్కడైనా ముందువరుసలో ఉంటారని ఉమ్మడి ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు జొన్నల రాజేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండలకేంద్రమైన జఫర్‌గడ్‌లోని శ్రావణమాసంలో వేల్పుగొండ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని భక్తులకోసం మండల ఆర్యవైశ్యులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన్న అన్నదాన కార్యక్రమాన్ని మండల కేంద్రంలో కమిటీ అధ్యక్షుడు చిట్టిమళ్ల కృష్ణమూర్తిని బోజన కమిటీ నిర్వాహకులను దాతలను ఆయన అభినందించారు. ప్రతీ శనివారం ఈ అన్నదాన కార్యక్రమం ఉంటుందని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు చిట్టిమళ్ల కృష్ణమూరినత, పాలకుర్తి రాజన్న, బోనగిరి నాగరాజు, బోనగిరి శ్రవణ్‌కుమార్, అంచూరియుగేందర్, ఇమ్మడి అశోక్, గందె సీతారాములు, రేవూరి రమేష్, అంచూరి శ్రీనివాస్, బెలిదె పూర్ణచందర్, గందె సోమన్న, పలువురు ఉమ్మడి జిల్లా ఆర్యవైశ్య మాజీ ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు జొన్నల రాజేశ్వరరావు, నాయకులు పార్శి కమల్, సోమశేఖర్, వెంకటరమణ, బెల్దె సతీష్, జఫర్‌గడ్ సర్పంచ్ నర్సింగరావు పాల్గొన్నారు.

## ఎస్ఐగా ఎంపికైన సోనిని ఆదర్శంగా తీసుకోవాలి

*బచ్చన్నపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త :*



పేదిరకంలో పుట్టిన సోని ఎస్ఐగా ఎంపిక కావడం ఎంతోసంతోషంగా ఉందని కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిదగోపి, జిల్లా కార్యదర్శి బాల్నె వెంకటమల్లయ్య, కొన్నె గ్రామసర్పంచ్ వేముల వెంకట్‌గౌడ్ అన్నారు. ఇటీవల ఎస్ఐగా ఎంపిక కావడంతో కందుకూరి సోనిని గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఒక గౌడ కుటుంబంలో పుట్టిన సోని ఎస్ఐగా ఎంపిక కావడం అభినందనీయం అని, గౌడ జాతికే వన్నె తెచ్చిందన్నారు. అనంతరం సోని ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సోని తల్లిదండ్రులు శంకరయ్య-బుచ్చమ్మలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బొమ్మెన రాజయ్య, మల్ల నర్సమ్మ, మాజీ ఎంపీటీసీ ఆగయ్య, బొమ్మెన సందీప్, పాలరాజు, శంకరయ్య, శ్రీనివాస్‌గౌడ్, రాజయ్యగౌడ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజయ్య వర్గీయుల ముందస్తు అరెస్టు

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 19 (ప్రభాతవార్త) : డివిజన్‌కేంద్రంలో శుక్రవారం ఏర్పాటుచేసిన బీఆర్‌ఎస్‌పార్టీలో చేరికలు కార్యక్రమంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తానువస్తే గోకేవారు గీకే వారు అవినీతి పరులు పరుగులు తీస్తారు అని మాట్లాడటం జరిగిందని, ఆ వ్యాఖ్యలు తమను ఉద్దేశించి మాట్లాడడం జరిగిందని భావించి ఎమ్మెల్యే రాజయ్య వర్గీయులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దిష్టిబొమ్మను దగ్ధం చేస్తారనే సమాచారంతో శనివారం పోలీసులు రాజయ్య వర్గీయులను ముందస్తు అరెస్టుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయినప్పటికీ మీదికొండ క్రాస్ వద్ద జాతీయ రహదారిపై ఆయా గ్రామాల నాయకులు కడియం శ్రీహరి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వారిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంనుంచి సర్పంచ్



సురేష్‌కుమార్‌ను పోలీసులు బయటకు రానివ్వకుండా అడ్డుకున్నారు. ఈసందర్భంగా జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు సరికావని, బీఫారం తెచ్చుకున్నాక మాట్లాడాలని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. పార్టీలో చేరికలు, కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎంపీపీ, స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలు ఎవరులేకుండా ప్రైవేటు వ్యక్తుల ఇంట్లో కార్యక్రమాలు చేయడం, ఇష్టం వచ్చినట్లు వ్యాఖ్యలు చేయడం సరైందికాదన్నారు. స్థానిక జీపీ కార్యాలయంలో మండల అధ్యక్షుణ పిలుపుమేరకు ప్రజాప్రతినిధులను కలుసుకోవడం జరిగిందని అంతమాత్రాన అరెస్టు చేయడం బాధాకరం అన్నారు. అరెస్టు అయినవారిలో ఎంపీటీసీ సింగపురం దయాకర్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, మార్కెట్ వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, జిల్లానాయకులు గుర్రం యేసుబాబు, కనకం గణేష్, ఆకారపు అశోక్, మారపల్లి ప్రసాద్, గుండె మల్లేష్ పాల్గొన్నారు.




## ఏసీపీ చేతుల మీదుగా మొదటిబహుమతి

జనగామ, ఆగస్టు 19 (ప్రభాతవార్త) :



ఇటీవల జరిగిన జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో నర్మెట టీం మొదటి బహుమతి గెలుచుకున్న విషయం విధితమే. కాగా, శనివారం ప్రపంచ ఫోటోగ్రఫీ డేను పురస్కరించుకుని జనగామ జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి చంద్రప్రకాష్, కోశాధికారి వలబోజు శ్రీనివాస్, కార్యదర్శి తాండ్ర ప్రవీణ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఏసీపీ దేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా నర్మెట మండల అధ్యక్షులు కొంపెల్లి భాస్కర్‌కు, టీమ్ కెప్టెన్ వినోద్ క్రికెట్ టీం మొదటి బహుమతిని, పాలకుర్తి మండలం టీం రెండవ బహుమతిని అందచేశారు. నర్మెట ఫోటోగ్రాఫర్ వినోద్‌కుమార్‌ను బెస్ట్ క్రికెటర్‌గా సన్మానించారు. కార్యక్రమంలో జనగామ జిల్లాలోని అన్నిమండలాల ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హాజరయ్యారు.

## కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**-ప్రతి కుటుంబానికి అండగా**

**సీఎం కేసీఆర్ పథకాలు**

**-ఎంపీపీ గుమ్మడి గాంధీ**

పినపాక, (ప్రభాతవార్త), ఆగస్టు 19 :



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందని ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన శనివారం మండల పరిధిలోని ఇ.బయ్యారం, సీతంపేట, బొట్టుపల్లి గ్రామాలకు చెందిన కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్‌రెడ్డితో కలిసి అందజేశారు. అనంతరం ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తుందని అందులో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన ఉన్న ఆడపడుచుల తల్లిదండ్రులకు అండగా నిలుస్తూ వారి కళ్యాణానికి కళ్యాణ లక్ష్మీ పథకం ప్రవేశపెట్టి రూ. ఒక లక్ష 116 కానుకగా ఇచ్చి ఆదుకుంటున్నారని, ఇంత గొప్ప సీఎం దేశంలో మరెక్కడా లేరని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచులు కోరం రజిని, కో-ఆప్షన్ సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం పట్ల హర్షం

**-ప్రభుత్వ విప్ రేగాకు ప్రత్యేక కృతజ్ఞతలు**

మణుగూరు, (ప్రభాతవార్త), ఆగస్టు 19 :



ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం పట్ల మణుగూరు ఆర్టీసీ డిపో ఉద్యోగులు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ శనివారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మణుగూరు ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావును కలిసి పూల గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ

మణుగూరు, (ప్రభాతవార్త), ఆగస్టు 19 :



మణుగూరు మండల కేంద్రంలోని కూనవరం గ్రామంలో నూతనంగా రూ.50లక్షల వ్యయంతో నిర్మించనున్న అల్లూరి సీతారామరాజు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని సమాజిక వర్గాలకు స్థలాలు కేటాయించిన సీఎం కేసీఆర్ ఎంతో ఆదర్శప్రాయుడు అన్నారు. మణుగూరు మండల కేంద్రంలో రూ.50లక్షల అంచనా వ్యయంతో ఎస్డీఎఫ్ నిధుల ద్వారా అల్లూరి సీతారామరాజు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. మణుగూరు మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కడియం దిష్టిబొమ్మ దగ్ధంచేసిన రాజయ్య వర్గీయులు

జఫర్‌గడ్, ఆగస్టు 19 (ప్రభాతవార్త) :



ఎమ్మెల్సీ కడియం శ్రీహరి దిష్టిబొమ్మను ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య వర్గీయులు శనివారం మండలకేంద్రంలో దగ్ధంచేశారు. కడియం శ్రీహరి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు టీఆర్ఎస్‌పార్టీ కొంతమంది ప్రజాప్రతినిధులు నాయకులు దగ్ధం చేసేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు ముందస్తుగా వారిని అరెస్టుచేశారు. అక్కడే ఉన్న కొంతమంది వర్గీయులు కడియం శ్రీహరి దిష్టిబొమ్మను గాంధీ చౌరస్తాలో దగ్ధంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజయ్యపై కడియం శ్రీహరి అనుచిత వ్యాఖ్యలు చేయడం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైరమన్ గుజ్జరి రాజు, ఎంపీపీ రడపాక సుదర్శన్, వైస్ ఎంపీపీ కనకయ్య, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు శంకర్, మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, రాజ్‌కుమార్, నరసింహం పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థినిలకు యూనిఫామ్ అందజేసిన కొర్లకుంట

అశ్వాపురం,ఆగస్టు19,(ప్రభాతవార్త).

మండలకేంద్రంలోని ఉదయశ్రీ మెడికల్ షాపు యజమాని కొర్లకుంట రాంబాబు తన కూతురు ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పదిమంది పేద విద్యార్థినిలకు పదివేల రూపాయల విలువైన యూనిఫామ్ అందజేశారు..ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ సత్యప్రకాష్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒరుగంటి రమేష్‌బాబు,కళాశాల అధ్యాపకుడు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులు

మణుగూరు, (ప్రభాతవార్త), ఆగస్టు 19 :

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని పలు గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి జ్వర పీడితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మండలంలోని మద్దులగూడెం, వెంకటపతినగర్, రాజీవ్‌గాంధీ నగర్ గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి ఆయా గ్రామాల ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. సర్పంచ్ బచ్చల భారతి, లింగ్యా నాయక్, జానకీ, రాంప్రసాద్, పుష్ప, రవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం

బచ్చన్నపేట, ఆగస్టు 19 (ప్రభాతవార్త) :



మండలకేంద్రంలోని బచ్చన్నపేటలో శనివారం ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల ఫోటోగ్రాఫర్లు సమావేశమై డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సూత్రమే రమేష్; ఉపాధ్యక్షులు రాపెల్లి సదానందం, కార్యదర్శి నీల కుమారస్వామి, ఆర్గనైజర్ మచ్చ సతీష్, సభ్యులు రాపెల్లి శివ,ప్రసాద్, నర్సింహులు, శ్రీకాంతన, నరేష్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# జిల్లాకేంద్రంలో ఘనంగా ఫోటోగ్రఫీ డే వేడుకలు

*భూపాలపల్లి, ఆగష్టు 18, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి మండలం కాకతీయ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జయశంకర్ విగ్రహం వద్ద ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ మండే డాగురే చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎండి రఫీ పాల్గొని మాట్లాడారు. ఈరోజు లక్షల మంది నిరుద్యోగులకు ఆధారమవుతున్న ఫోటోగ్రఫీ టెక్నాలజీని కనుగొన్న లూయిస్ మండె డాగురె జన్మదినాన్ని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంగా ప్రపంచ వ్యాప్తంగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లు జరుపుకుంటారని ఇది ఫోటోగ్రాఫర్లకు



పండగ లాంటిదని తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, గోపరాజు రాజు, నూతల రవికుమార్, రంగు రవీందర్, నేరేళ్ల శ్రీనివాస్, కారుకూరి సతీష్, ఆముదాల మహేందర్, రాజేంద్రప్రసాద్, కోరే సదానందం, కన్నం కుమార్, కారుకూరి శ్రీనివాస్, కిషోర్, తోట శ్రీనివాస్, శ్రీకాంత్, కుమార్, ఇమ్రాన్, శ్రీనివాస్, మండల ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## పర్యాటక అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవంను పురస్కరించుకొని పర్యాటక శాఖ అర్హులైన పర్యాటక సంబంధ రంగాల నుండి దరఖాస్తులను జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం.శివాజీ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 21రకాల విభాగాల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణ స్టేట్ టూరిజం అవార్డ్ కింద ఎక్సలెంట్ ఇన్‌రైటింగ్/పబ్లికేషన్, బెస్ట్ ఫిల్మ్ ఆన్ తెలంగాణ టూరిజం/హెరిటేజ్, బెస్ట్ ట్రావెల్ ఏజెంట్లు, స్టార్ హోటల్స్ 1నుండి 5స్టార్ కేటగిరి నుండి 3అవార్డులు, వెస్ట్‌సైడన అమునిటేస్, థీమ్ బెస్ట్ రిసార్ట్స్, బెస్ట్ రెస్టారెంట్, బెస్ట్ టూరిజం గైడ్, బెస్ట్ సివిక్ మేనేజ్‌మెంట్, బెస్ట్ రూరల్ టూరిజం ప్రాజెక్టు, బెస్ట్ కన్వెన్షన్ సెంటర్, బెస్ట్ హోం స్టే, బెస్ట్ టూరిజం విద్య సంస్థలు, బెస్ట్ హరిత హోటల్స్, బెస్ట్ ఈవెంట్స్ మేనేజ్మెంట్, బెస్ట్ టూరిస్ట్ పోలీస్, బెస్ట్ డ్రైవ్ ఇన్ రెస్టారెంట్, బెస్ట్ టూరిజం ఫెసిలిటీ, నాన్‌స్టార్ హోటల్స్, అమ్యుజ్మెంట్ పార్కులు, బెస్ట్ టూరిజం ప్రాజెక్ట్‌ల కింద సంబంధిత విభాగాల దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తులను ఆగష్టు/ 31లోగా పర్యాటక శాఖ కార్యాలయంలో స్వయంగా గానీ పోస్ట్ ద్వారా గాని అందజేయాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు డైరెక్టర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ తెలంగాణకు అందిస్తామని తెలిపారు.

## ఎస్ఐని కలసిన మున్సిపల్ వైస్ చైర్మన్

*కోల్‌బెల్ట్, ఆగస్టు19, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రవన్‌కుమార్‌ను శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఆయన వెంట 23వ వార్డు కౌన్సిలర్ మేకల రజితమల్లేష్, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ పూసల యుగేంద్రాచారి, పీఏసిఎస్ డైరెక్టర్ బెడ్డల పోచయ్య ఉన్నారు.

## ఫోటో చిరకాలం గుర్తుండిపోయే గొప్ప జ్ఞాపకం

**-22వ వార్డు కౌన్సిలర్ ముంజాల రవీందర్**

*భూపాలపల్లి, ఆగష్టు 18, ప్రభాతవార్త*

ఫోటో అనేది చిరకాలం గుర్తుండిపోయే గొప్ప జ్ఞాపకమని 22వ వార్డు కౌన్సిలర్ ముంజాల రవీందర్ అన్నారు. శనివారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలో వివిధ పత్రికల్లో పని చేస్తున్నటువంటి ఫోటోగ్రాఫర్‌లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన ఫోటో జర్నలిస్టులు వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ వాని అనుభవాలను ఫోటో జర్నలిస్టులు పంచుకున్నారు. సన్మానం పొందిన వారిలో ఫోటోగ్రాఫర్లు జాలిగం రాజు, బండ మోహన్, మధు, శ్రీనివాస్, ఇమ్రాన్, సంపత్, సతీష్‌లు ఉండగా..ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కట్టుకోవల రాజు, మేడి శ్రీనివాస్, పాషా తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులను పట్టించుకోని ప్రభుత్వం

*కోల్‌బెల్ట్, ఆగస్టు19, ప్రభాతవార్త*



మోరంచపల్లి గ్రామం నీట మునిగి 25 రోజులు గడచినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని బీజేపీ వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాడ రఘునాధ్‌రెడ్డి ఆరోపించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామం పూర్తిగా నీటమునిగిన కారణంగా గ్రామస్తులు సర్వం కోల్పోవటం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కేవలం 10 వేల రూపాయలను మాత్రమే ఇచ్చి ఇంత వరకు ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదని ఆరోపించారు. జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు, సింగరేణి కార్మికులు, ఇతర స్వచ్ఛంద సంస్థలు సేకరించి విరాళాలను కలెక్టర్‌కు అప్పగించినా నేటి వరకు అట్టి మొత్తంను మోరంచపల్లి గ్రామ ప్రజలకు పంపిణీ చేయలేదని విమర్శించారు. వరద మూలంగా నష్టపోయిన గ్రామ ప్రజలకు పరిహారంను అంచనా వేసి చెల్లించటంతో పాటు పంట నష్టంకు కూడా పరిహారం చెల్లించాలన్నారు. ఇంత వరకు దెబ్బతిన్న పంట పోలాలను సైతం సర్వే చేయలేదని ఆరోపించారు. నీట మునిగిన ఎత్తిపోతల పథకంను మరమ్మతు చేయాలని, గ్రామ ప్రజలకు నష్టపరిహారం చెల్లించాలని రఘునాధరెడ్డి డిమాండ్ చేశారు.

## కండ్లకు గంతలు కట్టుకొని 2వ ఏఎన్ఎంల వినూత్న నిరసన

*భూపాలపల్లి, ఆగష్టు 18, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో రెండవ ఏఎన్ఎంలు కండ్లకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన చేపట్టారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ కోరుతూ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వారు చేస్తున్న ధర్నా మూడోరోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా శనివారం జిల్లా పరిధిలోని రెండవ ఏఎన్ఎంలు అంత ఏకమై అంబేద్కర్ సెంటర్‌లో నిరసన చేపట్టారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అప్పటివరకు తాము విధుల్లో చేరబోమని కూడా స్పష్టం చేశారు. వీరికి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కేతరాజు సతీష్ సంఘీభావం తెలియజేశారు. గ్రామస్థాయిలో వైద్య రంగంలో రెండవ ఏఎన్ఎం ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చొరవచూపి వారి సమస్యలను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-మహాముత్తారం ఎస్ఐ సుధాకర్ దాసరి**

*మహాముత్తారం, ఆగష్టు 18, ప్రభాతవార్త*




కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహాముత్తారం (అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో గత రెండు రోజులుగా వరుసగా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దన్నారు. ప్రజలు సాధ్యమైనంత వరకు ఇండ్లలోనే ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైనేజీ, కాలువలు, చెరువులు, వాగులు, వంకల వద్దకు ప్రజలు వెళ్లకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఇనుప స్థంభాలు, పరికరాలు ఉంటే పిల్లలు వాటిని ముట్టుకోకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు వాగులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో ఎవరూ కూడా దాటే ప్రయత్నం చేయరాదని అన్నారు.

## సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి

**-సీపీఐ, ఏఐటీయూసీ జిల్లా నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 19 :*

సెకండ్ ఏఎన్ఎంలను వెంటనే పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఆర్.లక్ష్మీనారాయణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మున్నా లక్ష్మీకుమారి అన్నారు. వారు శనివారం మణుగూరు మండల కేంద్రంలో సెకండ్ ఏఎన్ఎంల దీక్షా శిబిరం సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సెకండ్ ఏఎన్ఎంలను అనేక పనులకు ఉపయోగించుకుంటూ పర్మినెంట్ చేయకుండా ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని తక్షణమే నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గ్యాల సుధాకర్, అక్కి నర్సింహారావు, ఎస్కే సర్వర్, సోందె కుటుంబరావు, మంగి వీరయ్య, ఎస్వీ నాయుడు, ఇందిర,సుమలత, సంధ్య, ఉషారాణి, సుజాత, శాంతకుమారి, పార్వతి, రాధ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎంను కలిసి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘం నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగష్టు 19 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను శనివారం సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతోటి నాగేశ్వరరావుతోపాటు ఏరియా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు శనివారం కలిశారు. మణుగూరు ఏరియాలో 134 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం పట్ల అభినందనలు తెలిపారు. సంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాజీపేట కృష్ణ, ఏరియా వైస్ ప్రసిడెంట్ శనిగరపు కుమారస్వామి, సెక్రటరీ గంగాధర్, షడ్రక్‌బాబు, కొండగొర్ల వెంకటేశ్వర్లు, తక్కర్ల రాములు, పుసుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మహిళపై దాడి హేయమైన చర్య

## -ఎల్‌బినగర్ పోలీసులు మహిళపై దౌర్జన్యం

మహబూబాబాద్, ఆగస్టు19, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర రాజధానిలో గిరిజన మహిళ వరలక్ష్మిపై పోలీసులు జరిపిన దౌర్జన్యం హేయమైన చర్య అని ఆదివాసి కాంగ్రెస్ టిపిసిసి కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ అన్నారు. శనివారం ఇట్టి చర్యను నిరసిస్తూ తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. ఇట్టి విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని అమీర్‌పేటకు చెందిన గిరిజన మహిళ వరలక్ష్మి తన కూతురు వివాహం కోసం తన బంధువులు ఇంటికి వెళ్లి రూ.3లక్షలు



తీసుకొని తిరిగి నడుచుకుంటూ వస్తుండగా ఎల్‌బి నగర్ చౌరస్తాలో పోలీసులు ఆపి అసభ్యకరంగా ప్రవర్తించి జీపు ఎక్కించుకొని ఆమె వద్ద ఉన్న డబ్బులు, బంగారు ఆభరణాలను లాక్కొని స్టేషన్‌కు తరలించి రాత్రి నిర్బంధించి ఆమెపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి లాఠీలతో గాయపరుచడం సిగ్గుమాలిన చర్య అన్నారు. తన కూతురు వివాహం ఉందని శుభలేక చూపెట్టిన కూడా వినకుండా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం ఏంటని ఆయన ప్రశ్నించాడు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేని ప్రభుత్వాన్ని నడుపుతున్న గిరిజన ప్రజాప్రతినిధులు, మంత్రులు వెంటనే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన మహిళపై దాడికి పాల్పడిన స్టేషన్ సిఐ, ఎస్ఐ, ఇతర సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. వారిపై ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయాలన్నారు. బాధితురాలి వద్ద తీసుకున్న రూ.3లక్షలు, ఆభరణాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మజీ జెడ్పీటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, పట్టణ ఎస్టిసెల్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, అశోక్, కొత్త యుగందర్, వెంకటచారి, భూక్య విజయ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మధిరలో బిఆర్‌ఎస్‌దే ప్రభంజనం

## -కష్టకాలంలో కానరాని ఎమ్మెల్యే అవసరమా -'మధిర'ఎస్సీకాలనీలో చేరిన పలు కుటుంబాలు- పాల్గొన్న 'లింగాల' కొండబాల

మధిర,ఆగస్టు19(ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగనున్న శాసనసభ ఎన్నికల్లో బిఆర్‌ఎస్‌పార్టీ మూడోసారి ప్రభుత్వాన్ని చేపట్టనున్నదని, మధిరలోకూడా గులాబీ జెండా ప్రభంజనం సృష్టించనున్నదని రాష్ట్ర విత్తనాభివృద్ధిసంస్థ ఛైర్మన్ కొండబాలకోటేశ్వరరావు, జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్ అన్నారు. శనివారం మధిర మున్సిపాలిటీలోని 11.12 వార్డుల పరిధిలోని పలు కుటుంబాలు స్థానిక కౌన్సిలర్ గద్దలమాధురి నేతృత్వంలో లింగాల,కొండబాలల సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పట్టణంలోని హైకేర్ హాస్పటల్ నుండి వేదిక వరకు నాయకులకు స్వాగతం పలికి ర్యాలీగా బాణాసంచా కాల్చుతూ వేదికవరకు తోడ్కొని వెళ్ళారు. ఉత్సాహకర వాతావరణంలో జరిగిన ఈకార్యక్రమంలో పార్టీలో చేరిన వారికి కండువాలను కప్పిన వారు అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలుచేస్తూ అన్నివర్గాల ప్రజలకు బిఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. దేశంలోనే అభివృద్ధిలో పోటీపడుతూ రాష్ట్రంలో సంపదను సృష్టిస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దేనన్నారు. మధిర నియోజకవర్గ అభివృద్ధి, మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం



బిఆర్‌ఎస్ పాలనలోనే జరిగింది, జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందించడమే లక్ష్యంగా దళితబంధు, బిసిబంధు, మైనార్టీలకు ఆర్థిక చేయూతనిస్తూ, చేతివృత్తులకు ఉపాధికి భరోసాను అందించడం జరుగుతున్నదన్నారు. మధిర ప్రజలు గెలిపించిన శాసనసభ్యుడు ప్రజలు కష్టకాలంలో ఉన్నప్పుడు ఎప్పుడూ అందుబాటులో ఉండి కనీసం పలుకరించిన సందర్భాలు లేవని, వారి పార్టీ కార్యకర్తలకు కూడా ఆయన కనిపించని పరిస్థితి ఉన్నదని, గెలిపించిన ప్రజలను మరిచి పదవుల ఆధిపత్యం కోసం పాకులాడుతున్న ఎమ్మెల్యే మనకు అవసరమా అని వారు స్థానిక ప్రజలను అడగడంతో 'లేదు…వద్దంటూ' స్పందించడం కనిపించింది. బిఆర్‌ఎస్‌పార్టీ అంటే పేద, బడుగు, బలహీనవర్గాలకు, మైనార్టీలకు భరోసా అన్నారు. ప్రతిఒక్క కార్యకర్త నాయకుడు పార్టీకి అండగా నిలిచి, మధిరలో గులాబీ జెండాను ఎగురవేసేందుకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు గద్దలనాని, గద్దలరాజా, నాగేశ్వరరావులతో పాటు పార్టీ మండల,పట్టణ బాధ్యులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## 22న స్కూల్ గేమ్స్ నిర్వహణపై సమావేశం

మహబూబాబాద్ రూరల్, (ప్రభాతవార్త)

జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులకు ఈ నెల 22న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడల నిర్వహణపై సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నాడు. ఈ సమావేశంలో జిల్లా క్రీడల నిర్వహణ, మండల జోనల్ సెక్రటరీస్ ఎంపిక, క్రీడా నిర్వహణ బడ్జెట్ తదితర అంశాలపై చర్చ జరుగనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి అన్ని ప్రభుత్వపాఠశాలల పిడి, పిఈటిలు హాజరై విజయవంతం చేయాలని తెలిపినట్లు ఎజిఎఫ్ సెక్రటరీ జ్యోతి అన్నారు.

## ఆరోగ్య తెలంగాణనే సిఎం కెసిఆర్ సంకల్పం

హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 19 (ప్రభాతవార్త)

కార్పోరేట్ హాస్పటల్స్‌కు దీటుగా ప్రభుత్వ హాస్పటల్స్ తీర్చిదిద్దుకునా న్నయని, వైద్యరంగంలో మంత్రి హరీష్‌రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని ఎమె ల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శనివారం ప్రభుత్వ హాస్పటల్‌లో ఏరా ్టు చేసిన నవజాత శిశువుల వార్డు(ఎన్‌బిఎస్‌యు)ను ఆయన ప్రారంభించారు. గతంలో సర్కార్ దవాఖానాకు వెళ్లడానికి భయపడేవారని, కానీ ప్రస్తుతం సర్కార్ దవాఖానా అంటే కార్పోరేట్ వైద్యం అందేలా ప్రతి ఒక్కరి మనసులో ఉండేలా సిఎం కెసిఆర్ తీర్చిదిద్దారని అన్నారు. గతంలో హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీల సంఖ్య తక్కువగా ఉండేదని, ప్రస్తుతం అన్ని రకాల వసతులతో డెలివరీకి వచ్చే వారి సంఖ్య పెరిగిందన్నారు. అంతేకాక 70శాతం పైన నార్మల్ డెలివరీలు కూడా కావడం సంతోషకరమన్నారు. సిఎం కెసిఆర్, మంత్రులు హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి సహకారంతో హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధిపథంలో నడుస్తుందన్నారు. సిఎం కెసిఆర్ సభకు నియోజకవర్గ ం నుండి భారీగా బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్ర మంలో హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ కరుణ్‌కుమార్, డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ రవికుమార్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, కడియం వెంకటరెడ్డి, ఎంపిపి గూడెపు శ్రీనివాస్, పెండెం సుజాత శ్రీనివాస్‌గౌడ్, పట్టణ

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## ఆదర్శ పితామహుడు లూయిస్ జాక్విస్



మరిపెడ, ఆగస్టు19, (ప్రభాతవార్త)

నేటి యువతకు లూయిస్ జాక్వేర్ ఆదర్శంగా నిలిచారని మండల పొటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి.ఫక్రుద్దిన్ అన్నారు. ప్రపంచ పొటోగ్రాఫి దినోత్సవం సందర్భంగా శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆర్అండ్‌బి విశ్రాంతి భవన్‌లో లూయిస్ జాక్వేర్ మండే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎంతోమంది ప్రజలకు జీవనోపాధి కల్పించిన పొటోగ్రఫిదినోత్సవం జరుపుకోవడం సంతోషకరం అన్నారు. పొటోగ్రాఫర్స్ నూతన టెక్నాలజిని అందిపుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పొటోగ్రాఫర్స్ బద్రు, నరేష్, లింగన్న, శ్రీను, నర్సయ్య, రవి, రమేష్, మధు,సాయి,ఉమేష్,గణేష్ పాల్గొన్నారు.

## పొటోగ్రఫిలో నైపుణ్యాన్ని సాధించాలి



మహబూబాబాద్, ఆగస్టు19, (ప్రభాతవార్త)

పొటోగ్రఫీలో అద్భుతమైన నైపుణ్యాన్ని సాదించాలని జిల్లా పౌరసంబంధాల అధికారి కలువల శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఐడిఓసిలోని డిపిఆర్ఓ కార్యాలయంలో ప్రపంచ పొటోగ్రాఫి దినోత్సవాన్ని పురస్కరించుకొని పాత్రికేయ పొటోగ్రాఫర్‌లను డిపిఆర్ఓతో పాటు పాత్రికేయులు కేక్ కట్‌చేసి శాలువాకప్పి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తమ లక్ష్యాలను సాధిస్తూ వృత్తికే గరవాన్ని తెస్తున్న పొటోగ్రాఫర్‌లు సమాజంలో రాణిస్తూ వ్యవస్థ లోపాలను సరిచేయిస్తూ గుర్తింపు పొందడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల పొటోగ్రాఫర్‌లు వెంకటేశ్వర్లు, కృష్ణ, మురళి, రఘు, వివిధ పత్రికల విలేఖరులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళపై దాడిచేసిన పోలీసులను సస్పెండ్ చేయాలి

కురవి, ఆగస్టు19, (ప్రభాతవార్త)



హైద్రాబాద్‌లోని ఎల్.బి నగర్‌లో గిరిజన మహిళపై అనుచితంగా ప్రవర్తించి ఆమెపై దౌర్జన్యానికి దిగిన ఎల్.బినగర్ స్టేషన్‌కు చెందిన పోలీసులపై ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసునమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని గిరిజన సంఘం జిల్లా నాయకుడు కిషన్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం సంఘం మండల అధ్యక్షుడు బానోత్ దేవా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎల్.బినగర్ చౌరస్తాలో బస్సుకోసం వేచిఉన్న మహిళపై ఎల్.బినగర్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు పోలీసులు ఆమెను స్టేషన్‌కు తీసుకెళ్లి చిత్ర హింసలకు గురిచేశారని తన కూతురు వివాహం ఉందని పత్రిక చూపెట్టిన వారు వినకుండా దౌర్జన్యం చేయడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి వారు పోలీస్ వృత్తికి పనికిరారని వెంటనే వారిని సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజానాయక్, హనుమాన్‌నాయక్, మంగిలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తితో యువత రాణించాలి

*నెల్లికుదురు, ఆగస్టు 19,ప్రభాతవార్త*



యువత పట్టుదలతో యువత సాధించలేనిది ఏమి లేదని,కేవలం ప్రభుత్వ ఉద్యోగాల వైపే చూడకుండా తనకు నైపుణ్యం ఉండి,నచ్చిన రంగాల్లో యువత దృష్టి కేంద్రికరించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగాలని నెల్లికుదురు,బ్రాహ్మణకొత్తపల్లి సర్పంచ్‌లు బీరవెళ్ళి యాదగిరిరెడ్డి,చింతకుంట్ల యాకన్న,మాజీ జడ్పిటీసి ఎచ్ వెంకటేశ్వర్లులు యువతకు సందేశానిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని భస్టాండ్ పరిసరాల్లో బ్రాహ్మణకొత్తపెల్లి గ్రామానికి చెందిన యువకులు రాపాక రమేష్,చందు సహోదరులు సెల్ రిపేరింగ్,సర్వీసింగ్ షాపును ఏర్పాటు చేసుకోగా సర్పంచ్‌లతోపాటు పలువురు ముఖ్యనాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణకొత్తపల్లి ఉప సర్పంచ్ చిర్ర యాకాంతం గౌడ్,బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బొల్లు మురళి,తొర్రూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ జిలుకర యాలాద్రి, చట్ల యాకయ్య,సలుగు పూర్ణచందర్, వరిపెల్లి పూర్ణచందర్,ఆకుల కోంరెల్లీ,ఏదునూరి శ్రీనివాస్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## చరిత్రను సజీవంగా నిలిపేదే ఫోటొగ్రఫీ

*నర్సింహులపేట, ఆగష్టు 19, ప్రభాతవార్త*



చరిత్రను సజీవంగా నిలిపేదే ఫోటొగ్రఫీ అని మండల ఫోటొగ్రఫీ సంఘం అధ్యక్షులు పాము వెంకటేష్ అన్నారు. శనివారం మండలంలో 184వ ప్రపంచ ఫోటొగ్రఫీ దినొత్సవంను సందర్భంగా ఫోటొగ్రఫీ పితామహుడు లూయిస్ మండె డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించి, జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఛాయచిత్రం వందల పదాలకు సమానమైన అపురూప దృశ్యానికి నిదర్శనం అన్నారు. సమాజ అభివృద్ధిలో ఫోటొగ్రఫర్ల పాత్ర కీలమైనదన్నారు. ప్రతి సన్నివేశాన్ని పలుకాలాలు గురించుకునే విదంగా ఫోటొ ద్వార మధుర స్మృతులుగా మిగిలిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటొగ్రాఫర్‌లు రవీందర్, శ్యాం కుమార్, సుమన్, యాకన్న, మాజీ అధ్యక్షులు సంతోష్, నగేష్,సుధాకర్,వీరేష్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్‌ను కలిసిన పాల్వంచ పట్టణ ఎస్సై రాము

*పాల్వంచ క్రైం, ఆగష్టు 19 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావును పాల్వంచ పట్టణ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బి.రాము శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. రైటర్‌బస్తీలోని విప్ కార్యాలయంలో ఉన్న ప్రభుత్వ విప్‌ను కలిసి మొక్కను అందజేశారు.

## మండల బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడిగా నునావత్ రవి

*లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 19 - ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఉపాధ్యక్షుడిగా నునావత్ రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సమక్షంలో ఆయన ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ... పార్టీలో తాను చేస్తున్న కార్యక్రమాలు, పార్టీ పటిష్టత కోసం తాను పడుతున్ను కృషిని గుర్తించి తనకు పదవిని ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నెరవేరుస్తానని అన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పారదర్శకంగా గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక

*తొర్రూరు,ఆగష్టు 19,ప్రభాతవార్త*



గృహలక్ష్మిపథకానికి దరఖాస్తు చేసుకున్న వారిలో పారదర్శంకంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో సింగారపు కుమార్ తెలిపారు.మండలంలోని పలు గ్రామాల్లో గృహలక్ష్మి పథకం దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం కొనసాగుతోంది.అర్హులైన లబ్ధిదారుల నుంచి అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం ద్వారా పొందాలంటే సొంత స్థలం ఉన్న లబ్ధిదారులై ఉండాలన్నారు.గ్రామాల్లో బండల ఇళ్లు,రేకుల ఇళ్లు,పూరి గుడిసెలు, ఎడ్ల కోట్టాలు,ఖాళీ స్థలాలు ఉంటే దరఖాస్తు చేసుకున్న మహిళలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు.మండలంలోని వివిధ గ్రామాల్లో టీంలుగా ఏర్పడి గృహలక్ష్మి దరఖాస్తులను స్థానికంగా పరిశీలించి అవకతవకలు లేకుండా ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే మండల కార్యాలయంలో నివేదికలు పంపించాలని సూచించారు. పరిశీలనకు వచ్చే అధికారులకు లబ్ధిదారులు ఆధార్, రేషన్, ఓటరు ఐడీ కార్డులు, ఇంటి పన్ను రశీదులు,కుల,ఆదాయ,నివాస దృవీకరణ పత్రాలను చూపించాలన్నారు.

## ఘనంగా ఫోటోగ్రఫి దినోత్సవ వేడుకలు

*తొర్రూరు,ఆగష్టు 19,ప్రభాతవార్త*




తొర్రూరు మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక విశ్రాంతి భవనంలో 184వ ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ చిత్ర పితామహుడు లూయిస్ మండే డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కంచారు.అనంతరం మండల అధ్యక్షుడు మెరుగు కరుణాకర్ మాట్లాడుతూ చరిత్ర మొదలు ప్రపంచంలో జరిగే ప్రతి సంఘటన ఫోటోగ్రాఫర్ చేతి నైపుణ్యం వల్లే నేడు చరిత్ర రూపంలో సజీవ సాక్ష్యంగా కనిపిస్తున్నాయని అన్నారు.ఒక ఛాయాచిత్రం వందల పదాలకు సమానమని అపురూపమైన దృశ్యానికి నిదర్శనం ఛాయాచిత్రమని పేర్కొన్నారు.ఫోటోగ్రాఫర్ వృత్తి అనేది ఒక గొప్పకళ అని కొనియాడారు.అనంతరం తొర్రూరు లయన్స్ క్లబ్ ఆఫ్‌సేవ తరుణి ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లను శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మాచర్ల వెంకన్న ఉమ్మడి వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి దేవరకొండ కృష్ణ ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి కాసర్ల రవికుమార్,మండల కోశాధికారి పస్తం సాయికిరణ్,సలహాదారులు నల్ల ఎల్లారెడ్డి,వేముల వెంకటాత్రి ఉపాధ్యక్షులు కల్లూరి శ్యామ్ వినయ్,హరిమోహన చారి,రమేష్,వెంకన్న,నికిల్,రాజేష్,రాజు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

*నర్సింహులపేట, ఆగష్టు 19, ప్రభాతవార్త*

మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని అసంఘం జిల్లా అధ్యక్షులు బిర్రు మహేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో ఎమ్మార్పిఎస్,ఎంఎస్‌పి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ....ఆగష్టు చివరివారంలో ఎస్సీ రిజర్వేషన్ల చట్టబద్ధత కోసం హైద్రాబాద్‌లో తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయడం కోసం గ్రామ గ్రామాన ఉన్న మాదిగల కులపెద్దలు, విద్యార్థులు, మేదావులు, ఎస్టీ,ఎస్సీ, బిసి,మైనార్టీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ శాగంటి రమేష్,సీనియర్ నాయకులు శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

*పినపాక, ప్రభాతవార్త, ఆగష్టు 19 :*



ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం వేడుకలు శనివారం రాళ్లవాగు పెద్దమ్మతల్లి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక, కరకగూడెం, మండలాల ఫొటో గ్రాఫర్ల అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి సిరిశెట్టి కమలాకర్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రాష్ట్ర నాయకులు గునిగంటి సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫొటో గ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. ఫొటోగ్రాఫర్లకి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని, అదేవిధంగా రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. పినపాక, కరకగూడెం మండలాల ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే పిల్లలు మానవత్వ గుణాన్ని అలవర్చుకోవాలి

**-సిఐ బాలజీ వర ప్రసాద్**

*మణుగూరు రూరల్,ఆగష్టు 19 ప్రభాతవార్త:*




విదా ్యర్థీ దశ నుండే పిల్లలు,మానవత్వ గుణాన్ని అలవర్చుకోవాలని ఎదుటి వారు ఆపదలో ఉన్నప్పుడు చేయూత నిచ్చి ఆదుకోవాలని మణుగూరు సిఐ.బాలాజీ వర ప్రసాద్ అన్నారు. ప్రపంచ మానవత ్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఎక్సలెంట్ స్టార్ పాఠశాల విద్యార్థులు అంబేడ్కర్‌లో ఫ్లాష్ మాబ్ ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సిఐ.బాలాజీ వరప్రసాద్,ఎక్సలెంట్ పాఠశాల చైర్ పర్సన్ యూసఫ్ షరీఫ్‌లు మాట్లాడుతూ.. సమాజంలో మానవత్వం కొరవడిందని ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే స్పందించే వారు లేరన్నారు. ప్రతి మనిషి తప్పక అలవరుకోవలసిన గుణం మానవత్వం అన్నారు. ఈ ప్రదర్శనలో డైరక్టర్స్ ఖాదర్, యాకూబ్ షరీఫ్,ప్రిన్సిపల్ సమీన,నయ్యర్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్డీఓను మర్యాదపూర్వకంగా కలసిన రేషన్ డీలర్లు

*అశ్వాపురం,ఆగస్టు19,ప్రభాతవార్త.*



ఇటీవల నూతనంగా భద్రాచలం ఆర్డీఓగా బాధ్యతలు చేపట్టిన మంగీలాల్‌ను శనివారం జిల్లా రేషన్‌డీలర్ల సంఘం అధ్యక్షులు రామచంద్రాపురం రేషన్‌డీలర్ కొడాలి వెంకటేశ్వరరావు, మల్లెలమడుగు రేషన్‌డీలర్ కమటం అంజయ్య మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# మారుమ్రోగిన గోవిందనామ స్మరణ

**అయోధ్యాపురంలో ఆధ్యాత్మిక కళ**

**దొరికిన విగ్రహ పునః ప్రతిష్ట**

**గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త**

మండలంలోని అయోధ్యాపురం గ్రామంలో శనివారం ఆధ్యాత్మిక కళ సంతరించుకుంది. ఏడుకొ ండలవాడి గోవిందనామ స్మరణతో గ్రామం మారుమ్రోగింది. ఉప్పొంగిన భక్తి భావం గ్రామస్తులను తన్మయత్వానికి గురిచేసింది. పవిత్ర శ్రావణ శనివారం ఇందుకు సాక్షిగా నిలిచింది. గ్రామ శివారులోని పురాతన ఆలయం ఉన్న ప్రాంతంలో స్థలం శుభ్రం చేయిస్తున్న క్రమంలో జరిపిన తవ్వకాల్లో బయటపడిన వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని శనివారం పునఃప్రతిష్ట చేసిన వేడుకే గ్రామంలో కళ్యాణశోభ తెచ్చింది. విగ్రహం దొరికిందే తడవుగా దానిని శుభ్రం చేసిన గ్రామస్తులు తాత్కాలికంగా పునఃప్రతిష్ట చేయడానికి ఉన్నఫళంగా నిర్ణయించి అందుకొరకు శనివారం ముహూర్తంగా నిర్ణయిం చారు. విగ్రహం దొరికిన స్థలం వద్దనే తాత్కలిక రేకుల షెడ్డు ఏర్పాటు చేసారు. కాగా శనివారం పురోహితుడి వేదమంత్రాలు, తరలివచ్చిన గ్రామస్తుల జయజయధ్వానాల మధ్య ఆగమ శాస్త్ర సాంప్రదాయ రీతిలో స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్టించి కుంకుమార్చనలు, అభిషే కాలు నిర్వహించారు. మంగళహారతులు పట్టి నీరాజనాలు పలికారు. రాష్ట్ర దేవాదాయశాఖ వారి సహకారంతో గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం పూర్తి చేసే వరకు స్వామి వారికి ఇక్కడే పూజాదికాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. వి గ్రహావిష్కరణ అనంతరం



తీర్థప్రసాదాల వితరణ చేపట్టారు. దేవాదాయశాఖ శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా పర్య వేక్షకురాలు నందనం కవిత ఈ వేడుకల్లో పాలు పంచుకొని ప్రత్యేకతను చాటారు. స్వామి వారి విగ్రహ ప్రతిష్ట ఉత్స వంలో సర్పంచ్ తులసీరాం, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, ఉప్పలయ్య, ఆగారెడ్డి, సాంబమూర్తి, వేణు గోపాల్‌రెడ్డి,

# రేషన్ కార్డులు లేక నష్టపోతున్న ప్రజలు

**కేసముద్రం, ఆగస్టు 19, ప్రభాతవార్త**

ప్రభుత్వం కొత్తగా రేషన్‌కార్డులు జారీ చేయకపోవడం వల్ల వాటిని అందుకోలేకపోతున్న ప్రజలు నష్టపోతున్నారని, వెంటనే ప్రభుత్వం నూతన రేషన్‌కార్డులు, నూతన పెన్షను ్ల అందజేసేందుకు చర్యలు చేపట్టాలని సిపిఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. ఈ డిమాండ్లతో శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో కేసముద్రంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లా డుతూ పేద



మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలు తమకు రేషన్ కార్డుల కొరకు, పెన్షన్ల మంజూరు కొరకు ధరఖాస్తులు చేసుకొని ఏండ్లు గడుస్తున్నా వాటిని మంజూరు చేయకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి ధరఖాస్తులు చేసుకునే లబ్ధిదారులు రేషన్ కార్డు నంబర్ కోరుతూ నిబంధనలు విధించిన ప్రభుత్వానికి రేషన్ కార్డులు మంజూరు చేయాలన్న విషయం తెలియదా అని ప్రశ్నించారు. రేషన్ కార్డుల జారీ, పెన ్షన్ల మంజూరులో చోటు చేసుకుం టున్న నిర్లక్ష్యం కారణంగా ఎంతోమంది అర్హులు నష్టపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వడ్డెబోయిన లక్ష్మినర్స య్య, పిన్నోజు బాలాచారి, జూకంటి రవి, శ్రీను, ఉపేందర్, రాజు పాల్గొన్నారు.

## పాఠశాలలు సందర్శించిన సిఎంఓ



**కేసముద్రం, ఆగస్టు 19, ప్రభాతవార్త**

మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలను సమగ్రశిక్ష అభియాన్ సి ఎం.ఓ. బి.రాములు శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కొరకు పాఠశాల ప్రాంగణాల్లో ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే పేరెంట్స్ సమావేశాల్లో అందిన సలహాలు, సూచనలను ఉపాధ్యాయులు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు రమాదేవి, ప్రమీల, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఖాదర్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యా సమస్యలను పరిష్కరించాలి

**గంగారం, ఆగస్టు 19, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నెలకొని ఉన్న విద్యా ర్రంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.భాస్కర్ డిమాండ్ చేసారు. మండలంలోని నిర్వహించిన డిటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. సమస్యల సాధన కొరకు డిటిఎఫ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించనున్న విద్యాసదస్సుకు చెందిన కరపత్రాలను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. పిఆర్‌సిని నియమించి వెంటనే ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను కూడా వెంటనే చేపట్టాలని కోరారు. ఐటిడిఎ పాఠశాలల్లో ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు ఇసాల లక్ష్మయ్య, ముడిగ రాంచందర్, మోకాళ్ల సమ్మయ్య, సోలం నర్సింహారావు, వాసం ప్రభాకర్, జుమ్మీలాల్, కోటేశ్వర్‌రావు



## నిరుపేదలకు పిడిఎస్ఎస్ బట్టల పంపిణి



**కేసముద్రం, ఆగస్టు 19, ప్రభాతవార్త**

కేసముద్రం మండలానికి చెందిన పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సంస ్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్టణం, నర్సీపట్టణం మండ లాల్లోని పలు గ్రామాల్లో ్ల మన్యం పేద ప్రజలకు బట్టలు, దుప ్పట్లతో పాటు విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్ల అందజేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక ప్రతినిధులు బనిషెట్టి విజయ, వెంకటేష్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ తండ్రిగారి స్ఫూర్తితో తమకు ఉన్నదాంట్లో కొంతమంది పేదలకు సాయం చేయాలనే తలంపుతోనే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో తమతోపాటు బాలయేసురాజు, అరవింద్, హుసేన్, సాగర్, సుభాష్, లాజరస్, జో ్యతి, గ్రేసి, దివ్య, రోసిలు పాల్గొన్నట్లు తెలిపారు.

## విజయవంతంగా 5కే రన్

**పరకాల, ఆగస్టు 19, ప్రభాతవార్త**

ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు పరకాల పట్టణంలో ఓటర్ నమోదుపై వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో శనివారం 5కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏసిపి కిషోర్ కుమార్, మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి, సిఐ జూపల్లి వెంకటరత్నం, తహసీల్దార్ జగన్నాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శివ, కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, నల్లెల్ల జ్యోతి, అనిల్‌కుమార్, బండి రాణి, సదానందంగౌడ్, మార్క ఉమాదేవి రగుపతిగౌడ్, శనిగరపు రజిని నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఎమ్మెల్యే టికెట్ కోసం రమేష్‌నాయక్

**గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త**



గూడూరు మండలానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పార్టీ టికెట్‌ను ఆశిస్తూ అధిష్టానానికి ధరఖాస్తు చేసుకున్నారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి ఎమ్మెల్యే, ఎంపి టికెట్ల జారీకి సంబంధించి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కసరత్తుల్లో భాగంగా టికెట్ ఆశావహుల నుండి అభ్యర్థనలకు ఆహ్వానం పలికింది. ఈ క్రమంలో శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌కు తరలివెళ్లిన రమేష్‌నాయక్ తన బయోడాటాతో ధరఖాస్తు చేసుకున్నారు. గతంలో రాములుతండా సర్పంచ్‌గా, ఎంపిపిగా, ప్రస్తుతం గూడూరు మేజర్ పంచాయతి సర్పంచ్‌గా కొనసాగుతున్న రమేష్‌నాయక్ పార్టీ పరంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగి ప్రస్తుతం మండల అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ తాను అసెంబ్లీ నియోజకవర్గానికి ఆశావహుడిగా శనివారం అధిష్టానానికి, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డికి, ఎఐసిసి జాతీయ మహిళా కార్యదర్శి సీతక్కకు బయోడేటా పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

## గూడూరులో ఫోటోగ్రఫీ దినోత్సవం



**గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త**

మండల ఫోటో , వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం గూడూరులో ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్స వాన్ని జరుపుకు న్నారు. ఈమేరకు అసోసియేషన్ మండల అధ్యక్షుడు చెన్నబోయిన లక్ష్మణ్ అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసో సియేషన్ ప్రతినిధులు అయినవోలు బాలచందర్, ముదురుకోళ్ల ప్రభాకర్, చాట్ల సురేష్, బోడ మంగీలాల్, పాల్వాయి సాయి, క్రాంతి, వెంకన్న, కరుణాకర్, స్వామి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలకు 452 ధరఖాస్తులు

**గూడూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త**

గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 5 మండలాల్లోని 11 మద్యం దుకాణాలకు గాను 452 ధరఖాస్తులు అందినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోకి గూడూరు, కేసముద్రం, ఇనుగుర్తి, కొత్తగూడ, గంగారం మండలాలు వస్తాయి. గూడూరులో 3, గుండెంగలో 1, కొత్తగూడలో 1, గోవిందాపురంలో 1, గంగారంలో 1, కేసముద్రంలో 3, ఇనుగుర్తిలో 4 మద్యం దుకాణాలను కేటాయించారు. ఇందులో మూడు మండలాలు పూర్తి ఏజెన్సీ ప్రాంతంలో ఉండగా రెండు మండలాలు మైదాన ప్రాంతానికి చెందినవన్న విశయం తెలిసిందే. కాగా ఈ ఎక్సైజ్ సంవత్సరానికి సంబంధించి ధరఖాస్తులను సేకరించిన క్రమంలో ఈ 11 దుకాణాలకు గాను 452 మంది ధరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో అత్యధికంగా కేసముద్రంలోని 3 దుకాణాలకు 178 ధరఖాస్తులు రాగా ఇనుగుర్తిలో షాప్ కొరకు 63 ధరఖాస్తులు అందినట్లు సిఐ తెలిపారు. గూడూరులోని మూడు దుకాణాలకు 89, గుండెంగ దుకాణానికి 24, కొత్తగూడ షాపుకు 39, గోవిందాపురంకు 31, గంగారం దుకాణానికి 28 ధరఖాస్తులు అందినట్లు సిఐ తెలిపారు. కాగా ఈనెల 21న డ్రా ద్వారా అధికారులు దుకాణాలు ఖరారు చేయనున్నట్లు తెలిసింది.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

## యువత చైతన్యం కావాలి... జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రజలందరు వినియోగించుకోవాలని, యువత చైతన్యం కావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచన మేరకు ఐ ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో 5 కె రన్ ను కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ డి. వేణుగోపాల్లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల కోసం ఓటర్ కార్డులు సవరణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలు ఓటర్ కార్డులో ఏమైనా పొరపాట్లు ఉంటే కేంద్రాలకు వెళ్లి తప్పులను తొలగించి సరిచేసుకోవాలని తెలిపారు. ఓటర్



నమోదు కేంద్రాలను సోమవారం నుండి ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం కింద కార్యకలాపాలు కళాశాలల్లో యువతీ యువకులు తెలుసుకోవాలన్నారు. అలాగే పోలింగ్ స్టేషన్ పరిధిలో బూత్ లెవెల్ ఆఫీసర్స్ ఉంటారని వారి దగ్గర ఫాం 6, ఫాం 7, ఫాం 8 ఉంటాయని తెలిపారు. ఫాం 6 ద్వారా ఓటు నమోదు చేసే కార్యక్రమం ఉంటుందని, అదేవిధంగా ఫాం 7 ద్వారా చనిపోయిన, డూప్లికేట్, మైగ్రేటెడ్ ఓటర్స్ ను తీసివేయడానికి ఉపయోగిస్తారన్నారు. ఫాం 8 ద్వారా ఎపిక్ కార్డులు మార్పులు చేర్పులు చేసుకోవచ్చున్నారు. పిడబ్ల్యుడి ఓటర్స్ విషయంలో ఫాం 8 కింద నమోదు చేసుకోవచ్చునని వివరించారు. యువత వారి ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు వారి తల్లిదండ్రులు కూడా అవగాహన కల్పించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కూడా ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని 100 శాతం ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఓటు హక్కుతోనే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవడం జరుగుతుందని రాజ్యాగం కల్పించిన ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే ఓటింగ్ పర్సంటేజ్ పెరిగేలా చూడాలని, ఓటర్‌ను చైతన్య పరుస్తూ యువత 100 శాతం సద్వినియోగం చేసే దిశగా 5 కె రన్‌ను నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ కె. సత్యపాల్ రెడ్డి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, డిపిఓ వెంకయ్య, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డిఈఓ జి.పాణిని, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ ఏఓ విజయ భాస్కర్, సూపరిండెంట్ రాజ్ ప్రకాశ్, ఎన్నికల సిబ్బంది, ఉపాధ్యాయులు, వివిధ శాఖల ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, యువతీ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాలను సందర్శించిన అడీషనల్ కలెక్టర్



**చెన్నారావుపేట, ఆగస్టు 19, ప్రభాతవార్త**

జిల్లా అడీషనల్ కలెక్టర్ శనివారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సర్వీసు క్రమబదీకరణ కోసం ప్రభుత్వం ఇటీవలే 70 శాతం కొలమానంగా తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అడీషనల్ కలెక్టర్ మండలంలోని కోనాపురం, కాల్‌నాయక్‌తండా, జల్లి గ్రామాలను సందర్శిచారు. ఇందులో భాగంగానే మండలంలోని ఎల్లాయిగూడెం, చెరువుకొమ్ముతండా, పదహారుచింతల్‌తండా, పుల్లయ్యబోడుతండా, బోడమాణిక్యతండా గ్రామాలకు చేరుకున్నారు. ఆయా గ్రామాల్లోని గ్రామ పంచాయతీ రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎలా అమలు చేశారో వాటికి ప్రగతికి సంబందించిన నివేదికలు పరిశీలించారు. పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డులు, నర్సరీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఇంకా అభివృద్ధి పనులు పెండింగ్ వివరాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నారు. ముఖ్యంగా హరితహారం పారిశుద్ధ్య నిర్వాహణ వంటివాటిపై ఆరా తీశారు. అభివృద్ధిలో గ్రామాలు ఆదర్శంగా నిలువాలని ఇందుకు పంచయాతీ కార్యదర్శులదే పూర్తి బాధ్యత అన్నారు. ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ కార్యదర్శులు ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో అమలు జరిగేలా చూడాలన్నారు. అలాగే ప్రస్తుతం వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రభలే అవకాశం ఉన్నందున పారిశుద్యాన్ని నివారణ, దోమలు వృద్ధి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌రాజు, ఫారెస్ట్ పోలీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అవినాష్, సాంబరాజు, రాజ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి సిహెచ్.శివలింగయ్య




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటుహక్కు వినియోగం, ఆవశ్యకత, ఓటునమోదు కార్యక్రమంపై నిర్వహించిన 5కెరన్‌ను జనగామ చౌరస్తాలో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జెండా ఊపి ప్రారంభించారు. శనివారం ఉదయం జనగామ చౌరస్తానుంచి ప్రారంభమైన రన్ బతుకమ్మ కుంటలో ముగిసింది. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నేను ఖచ్చితంగా ఓటువేస్తాను అనే నినాదంతో జిల్లాలోని మూడు నియోజకవర్గకేంద్రాలలో ఈ5కె రన్ నిర్వహించామన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు విధిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఇప్పటికే మూడునియోజకవర్గాలలో ఓటరు నమోదు ప్రక్రియ అవగాహన కోసం ప్రత్యేక వాహనాల ద్వారా క్షేత్రస్థాయిలోప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుహాసిని, జనగామ మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమున, ఆర్డీవో మురళీకృష్ణ, ఏసీపీ దేవేందర్‌రెడ్డి, జిల్లా అధికారులు, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, సీఐలు శ్రీనివాస్, నాగబాబు, వార్డుకౌన్సిలర్లు, డిప్యూటీ తహసీల్దార్ శంకర్, విద్యార్థిని విద్యార్థులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపిన ఏఎన్‌ఎంలు

**ములుగు, ఆగస్టు 19, ప్రభాతవార్త :**

తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సెకండ్ ఏఎన్ఎంలు నాలుగో రోజు సమ్మెలో భాగంగా గాంధీ పార్క్ వద్ద శనివారం ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాయం సరోజన, కోడి సుజాత, సిలువేరు వజ్రలు మాట్లాడుతూ సమ్మె కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు నిలిచిపోయినా పట్టించుకోకపోవడం అన్యాయమని అన్నారు. ప్రభుత ్వం బేషజాలకు పోకుండా 16 సంవ త్సరాల సర్వీసు దృష్ట్యా పరీక్షలతో సంబంధం లేకుండా అందరిని రెగ్యులరైజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా అనేక సమస్యలపై ప్రభుత్వం దృష్టికి ఇప ్పటికే తీసుకుపోయామని, సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య, సూర్యకాంతం, సమ్మక్క, ఆదిలక్ష్మీ, సులోచన, శకుంతల, వీరలక్ష్మీ, మమత, ఈశ్వరి, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తును నిర్ణయించేది యువత



**మహబూబాబాద్, ఆగస్టు19, ప్రభాతవార్త**

భవిష్యత్తును నిర్ణయించుకునే నిర్ణేతలుగా ఉన్న యువత తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకొని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ప్రభుత్వ స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 18సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు పొందేందుకు, వారిలో స్ఫూర్తిని నింపేందుకు చేపట్టిన 5కే రన్‌ను జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్‌తో కలసి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఓటుహక్కు వజ్రాయుధమని ప్రజాస్వామ్యంలో అత్యంత ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. 18సంవత్సరాలు నిండిన యువతియువకులు ఓటును నమోదు చేసుకొని ఓటుహక్కుశాతాన్ని పెంచాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ప్రజాస్వామ్యం ద్వారా మనకు ఇచ్చిన గొప్ప అవకాశం ఓటుహక్కు అని దానిని ఉపయోగించి దేశ భవిష్యత్తును మనమే నిర్మించుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. జూనియర్ కళాశాల వద్ద ప్రారంభమైన 5కే రన్ ఇందిరాగాంధీ విగ్రహం నుండి బస్టాండ్ మీదుగా నర్సంపేట బైపాస్ నుండి వ్యవసాయ మార్కెట్ నుండి జూనియర్ కళాశాల వరకు కొనసాగింది. ఇందులోపాల్గొన్న యువతీయువకులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా రూ.10వేలు, 6వేలు, 4వేల చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా 18సంవత్సరాలు నిండిన యువతకు ఓటుహక్కు నమోదుకు ధరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి సత్యనారాయణ, ఆర్డివో అలివేలు, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, బి.అనిల్, జిల్లా అధికారులు, విద్యార్థిని విద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 5కె రన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో ఓటరు అవగాహన**

**18ఏండ్ల వారిని ఓటరు జాబితాలో నమోదు చేయడమే లక్ష్యం**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చడమే లక్ష్యంగా ఓట్ ఫర్ షూర్ అనే నినాదంతో 5కె రన్‌ను ప్రారంభించినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. భూపాలపల్లిలోని అంబేద్కర్ స్టేడియంలో 5కె రన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆగష్టు 21నుండి సెప్టెంబర్ 19వరకు ఎవరైతే 18సంవత్సరాలు నిండి ఉన్నవారిని ఓటరుగా నమోదు చేసుకోవాలనే ఉద్దశ్యంతో, అవగాహన కోసం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రాబోయే డిసెంబర్, జనవరి నెలల్లో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎవరికైతే ఓటు హక్కు లేదో వారికి అవగాహన కార్యక్రమం ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అందరినీ ఇందులో భాగస్వామ్యం చేయడం జరిగిందన్నారు. ఎవరైనా ఫిజికల్ పోలింగ్ స్టేషన్‌లకు వెళ్లిన ఓటరు నమోదు చేసుకోనట్లయితే మొబైల్‌లో ఓటర్ స్లిప్ లైన్ అనే ఆప్ ద్వారా కానీ వెబ్‌సైట్ ద్వారా గానీ ఓటరు నమోదు చేసుకోవచ్చున్నారు. ఈనెల 26, 27వ తేదీలలో ఏరియాలోని పోలింగ్ స్టేషన్‌లలో బిఎల్ఓలు, అధికారులు అందుబాటులో ఉంటారని, అదేవిధంగా సెప్టెంబర్ నెలలో మొదటి శనివారము, ఆదివారాలు కూడా బిఎల్ఏలు అధికారులు అందుబాటులో ఉంటారని, కావున కొత్తగా నమోదు చేసుకునేవారు మీపరిధిలోని బూత్‌లెవల్ అధికారులను కలిసి పూర్తి వివరాలు అందించి ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఇటువంటి అవకాశం మళ్లీ రాదని సెప్టెంబర్ 19తర్వాత కొత్త ఓటరు నమోదు ఉండదని కావున ఈఅవకాశాన్ని 18సంవత్సరాలు నండిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సింగరేణి అధికారులు, యువతి, యువకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

